


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL | ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి | మంగళవారం 25 జనవరి 2022 | సంపుటి: 03 | సంచిక: 144 | పేజీలు: 4 | వెల: రూ 3-00


## పోలవరం పెంచిన అంచనాలకు
# కేంద్రం ఆమోదం



న్యూఢిల్లీ,జనవరి24: ఏపీకి జీవనాధారం అయిన పోలవరం ప్రాజెక్ట్ ని త్వరగా పూర్తిచేయాలని, అంచనా వ్యయాన్ని ఆమోదించాలని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్రాన్ని కోరారు. రెండున్నర గంటలపాటు కొనసాగిన సమావేశంలో కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయని విజయసాయి రెడ్డి తెలిపారు. గత పర్యటన సందర్భంగా ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి ఇచ్చిన వినతిపత్రం లోని అన్ని అంశాలను ఈ సమావేశంలో చర్చించిడంతో పాటు పరిష్కార మార్గాలను అన్వేషించామని అన్నారు. సమావేశం చాలా సానుకూలంగా జరిగిందని,త్వరలోనే కేంద్రం నుంచి మంచి సమాచారం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. కేంద్ర కార్యదర్శుల బృందంతో ఏపీ ప్రతినిధుల బృందం భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు ఈ సమావేశం కొనసాగింది. సమావేశం అనంతరం , వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ నేత విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి ఇచ్చిన వినతిపత్రంలోని అన్ని అంశాలను ఈ సమావేశంలో చర్చించామని,పరిష్కార మార్గాలను అన్వేషించామన్నారు. సమావేశం మొత్తం సానుకూలంగా జరిగిందని, త్వరలోనే మంచి సమాచారం వస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 20 మంది ఉన్నతాధికారులు, ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు సమావేశంలో పాల్గొన్నారని,

### ఏపికి సంబంధించిన అన్ని అంశాలపై కేంద్రం సుముఖత
### కేంద్ర కార్యదర్శుల బృందంతో ముగిసిన భేటీ
### సానుకూల నిర్ణయాలు ఉంటాయన్న ఎంపి విజయసాయి

దీనికి కొనసాగింపుగా సంబంధిత అధికారులు నిరంతరం సంప్రదింపులు చేసి, ఈ అంశాలన్నింటినీ ముందు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. పోలవరం సవరించిన అంచనాలను యధావిధిగా ఆమోదించేందుకు ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. పునరావాసం సహా అన్ని అంశాలపై రాష్ట్రానికి ప్రయోజనం కలిగే విధంగా చర్చలు జరిగాయని అన్నారు. ముఖ్యమంత్రికి, రాష్ట్రానికి ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ సమావేశం నిదర్శనమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 20మంది ఉన్నతాధి కారులు, ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. దీనికి కొనసాగింపుగా సంబంధిత రాష్ట్ర అధికారులు నిరంతరం సంప్రదింపులు చేస్తారు. పెండింగ్ అంశాలన్నింటినీ ముందుకు తీసుకెళ్తారు. పోలవరం సవరించిన అంచనాలను యధావిధిగా ఆమోదించేందుకు ఒక అవగాహనకు వచ్చాం అని అన్నారు. పోలవరం పునరావాసంతో సహా అన్ని అంశాలపై ప్రయోజనం కలిగే విధంగా చర్చలు జరిగాయన్నారు. రెవెన్యూ లోటు పై చర్చించాం. బ్జడెట్ సమయంలో బిజీగా ఉన్నా, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు రెండున్నర గంటల సమయం ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన వినతి పత్రం, ప్రధాని ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ సమావేశం జరిగింది. ముఖ్యమంత్రికి, రాష్ట్రానికి ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ సమావేశం నిదర్శనం అని విజయసాయిరెడ్డి అన్నారు.

# పీఆర్సీపై పిటిషన్..

### కీలక వ్యాఖ్యలు చేసిన ఏపీ హైకోర్టు

పీఆర్సీపై దాఖలైన పిటిషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం కాదని, అదే సమయంలో విభజన చట్టానికి సంబంధించిన పిటిషన్ కూడా కాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇది వ్యక్తిగత సర్వీస్‌కు సంబంధించిన మేటర్ కాబట్టి ఈ కోర్టులో విచారించలేమని తేల్చి చెప్పింది. ఈ పిటిషన్‌ను వేరొకరికి రిఫర్ చేయాలంటూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అమానుల్లా, జస్టిస్ భానుమతి తెలిపారు. హైకోర్టులో మళ్లీ ప్రారంభమైన వాదనలుపీఆర్సీ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు మధ్యాహ్నం 2:15కి తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తికి రూ.28 వేల జీతం పెరిగిందన్నారు. ప్రభుత్వంపై రూ.10,860 కోట్ల భారం పడుతుందని పేర్కొన్నారు. 2018లో ఉద్యోగుల జీతాల కోసం రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తే.. ఇప్పుడు ఆ ఖర్చు రూ.68 వేల కోట్లకు చేరిందన్నారు. ఉద్యోగులకు ఇవ్వకూడదన్న ఆలోచన






ప్రభుత్వానికి లేదని, పునర్విభజన చట్టంలో హెచ్‌ఆర్‌ఏ ఇంత పర్సెంటేజ్ ఇవ్వాలని పేర్కొనలేదని పేర్కొన్నారు.పీఆర్సీపై ఏపీ జేఏసీ దాఖలు చేసిన పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సోమవారం విచారించింది. ఈసందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. కొత్త పీఆర్సీతో జీతాలు తగ్గాయా? పెరిగాయా? చెప్పండని పిటిషన్ దారులను హైకోర్టు ప్రశ్నించింది. పూర్తి సమాచారం లేకుండా పిటిషన్ ఎలా వేస్తారని, అయినా పీఆర్సీని సవాల్ చేసే హక్కు ఉద్యోగులకు లేదని స్పష్టం చేసింది. పీఆర్సీ నివేదిక బయటకు రాకుంటే ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించింది. తదుపరి విచారణను మధ్యాహ్నం 2:15కి వాయిదా వేసింది. ఉద్యోగ సంఘాల నేతలు తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది.అంతకుముందు కోర్టులో ఇరు వర్గాలు తమ వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం పీఆర్సీ ఇవ్వలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విభజన చట్టం ప్రకారం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వలేదని అన్నారు. ఇక ఏపీ అడ్వకేట్ జనరల్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. పీఆర్సీపై ఉద్యోగులు ప్రభుత్వాన్ని ఎలా బెదిస్తారని వాదించారు. సమ్మెకు వెళ్తామని ఉద్యోగులు ప్రభుత్వాన్ని బెదిరించడమే కాకుండా కోర్టులో రిట్ పిటిషన్ ఎలా వేస్తారని ప్రశ్నించారు. అంగన్‌వాడీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఏజీ కోర్టుకు దృష్టికి తెచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించిందని, అయితే, చర్చలను రాబోమని చెప్తున్నారని కోర్టుకు తెలిపారు.

# 'ఉద్యోగులు ఎప్పుడూ ప్రభుత్వంలో భాగమే'



అమరావతి: పీఆర్సీ అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీని గుర్తించబోమని ఉద్యోగ సంఘాలు చెప్పడం ప్రతిష్టంభన పెంచడమే అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఇన్నాళ్లూ ఏ శాంటిటీతో చర్చలు జరపారని సజ్జల ప్రశ్నించారు. పీఆర్సీపై అనుమానాలు ఉంటే కమిటీని అడిగి తెలుసుకోవచ్చన్నారు. అందుకోసమే తాము కమిటీ వేశామన్నారు. ఉద్యోగుల ప్రతినిధులు వస్తే చర్చిద్దామని భావించామన్నారు. సోమవారం పీఆర్సీపై మంత్రుల కమిటీ సమావేశం ముగిసిన తర్వాత సజ్జల మీడియాతో మాట్లాడారు.'ఉద్యోగులు పరిస్థితిని అర్థం చేసుకోవాలి. రేపు కూడా చర్చలకు రమ్మని పిలుస్తాం. కమిటీని గుర్తించబోమని చెప్పడం ప్రతిష్టంభన పెంచడమే. ఉద్యోగుల అంశంపై కమిటీ మధ్యవర్తిత్వం వహిస్తుంది. మేము ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉన్నాం. ఉద్యోగులను చర్చలకు పిలించాం. చర్చలకు ఉద్యోగ సంఘాలు రాలేదు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఉద్యోగులు ఎప్పుడూ ప్రభుత్వంలో భాగమే' అని తెలిపారు.

# మరోసారి చర్చలకు ఆహ్వానిస్తాం: మంత్రి బొత్స



అమరావతి: ఉద్యోగుల ప్రతినిధులు చర్చలకు వస్తే తమ వైపు నుంచి.. ప్రభుత్వ నిర్ణయాన్ని నచ్చజెప్పే ప్రయత్నంలో భాగమే కమిటీ అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జీవోలు అబయన్స్‌లో పెట్టి, కమిటీని అధికారికంగా ప్రకటించే వరకు వచ్చేది లేదన్నారని, అయితే మంగళవారం మరోసారి చర్చలకు రావాల్సిందిగా ఆహ్వానిస్తామన్నారు. జీఏడీ సెక్రటరీ ఫోన్ చేసి చెప్పిన తర్వాత అధికారిక కమిటీ కాదని ఎలా చెబుతారని మంత్రి బొత్స ప్రశ్నించారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమేనన్నారు.ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఎలాంటి సీరియస్ నిర్ణయం తీసుకోవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామని మంత్రి బొత్స అన్నారు. ఈ కమిటీ అధికారికమైందా.. అని ఇలాంటివి అడుగుతున్నారంటే ఎక్స్ట్రీమ్‌లకు వెళ్లినట్టేనన్నారు. ఒకవేళ సమ్మె నోటీస్ ఇచ్చినా ఉద్యోగ సంఘాలతో చర్చిస్తామన్నారు. ఈ కమిటీ ఉద్యోగులను బుజ్జగించడంతో పాటు చిన్న చిన్న సమస్యలను తమ పరిధిలో ఉంటే పరిస్కారనికి కృషి చేస్తామన్నారు. ట్రెజరీ ఉద్యోగులు మెడ మీద కత్తి పెట్టడం వల్ల నోటీస్ పీరియడ్‌కు అర్థం ఉండదన్నారు. అలానే చేస్తే ఉద్యోగులపై ప్రభుత్వం క్రమశిక్షణలో పెట్టే ప్రక్రియ ప్రారంభం అవుతుందని మంత్రి బొత్స అన్నారు.

# గుడివాడ క్యాసినోపై సిఎం జగన్ నోరు విప్పాలి

### టిడిపి స్ట్రాటజీ కమిటీ డిమాండ్

అమరావతి,జనవరి24(): గుడివాడలో క్యాసినో నిర్వహించిన విషయంలో మంత్రి కొడాలి నాని అడ్డంగా దొరికిపోయారని టిడిపి అభిప్రాయ పడింది. ఈ విషయంపై సిఎం జగన్ నోరు విప్పాలని టిడిపి స్ట్రాటజీ కమిటీ డిమాండ్ చేసింది. టిడిపి స్ట్రాటజీ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై నేతల చర్చించారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలో దళిత మహిళను పోలీసు కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడాన్ని సమావేశంలో నేతలు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కోవిడ్ కేసులు భారీగా నమోదు అవుతున్న కారణంగా...



స్కూళ్లకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎరువుల అధిక ధరలు, కొరతతో రైతాంగ ఇబ్బంది పడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని.. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గుడివాడలో క్యాసినో వీడియోలతో సహా మొత్తం ఆధారాలు దొరికినా మంత్రి కొడాలి నాని బుకాయించే ప్రయత్నం చేస్తున్నారని నేతలు అన్నారు.

# ఉద్యోగులు..ప్రభుత్వం పట్టింపులకు పోరాదు


### చర్చల ద్వారా ముందుకు సాగడమే మంచిది
### మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ సూచన



రాజమండ్రి,జనవరి24): జగన్ ప్రభుత్వంపై మరోసారి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తీవ్ర విమర్శలతో పాటు కొని సూచనలు కూడా చేశారు. కొత్త పీఆర్సీ అమలు చేయటం వల్ల రూ. 10,247 కోట్లు అదనపు భారం పడుతుందని ప్రభుత్వం చెబుతుంటే.. పెంచిన జీతాలు వద్దు పాత జీతాలే చాలు అంటూ ఉద్యోగ సంఘాలు సమ్మెకు దిగిన పరిస్థితి ఎప్పుడూ చూడలేదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. పీఆర్సీ కోసం ఉద్యోగ సంఘాలు చేపట్టిన ఉద్యమంపై స్పందించిన ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కరోనా బీభత్సం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక దుస్థితిని దృష్టిలో పెట్టుకొని సమ్మెను ఆపవల్సిందిగా ప్రార్థిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు పట్టింపులకు పోకుండా చర్చలు ద్వారా సమస్యకు పరిష్కరం సాధించాల్సిందిగా కోరుతున్నానన్నారు.. ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ ఉద్యోగుల తాజా పరిస్థితి తాను ఇప్పటి వరకూ ఎప్పుడు ఎక్కడ చూడలేదని అంటున్నారు. ఉద్యోగస్తులకు కొత్త పి.ఆర్.సి అమలు చేయటం వల్ల 10,247 కోట్ల రూపాయల అదనపు భారం పడుతోందని ప్రభుత్వం అంటుంది. ఉద్యోగస్తులు అసలు మాకు జీతాలు పెంచొద్దు? మాకు పెంచిన కొత్త జీతాలు వద్దు పాత జీతాలే చాలు అంటున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు సమ్మెకు దిగుతున్నారు. అసలు ఇలాంటి పరిస్థితి తానెప్పుడూ చూడలేదన్నారు.

# అగ్రవర్ణ పేదలకు దక్కనున్న ఊరట

### ఇబిసి రిజర్వేషన్లపై రాష్ట్రాలు ఆమోదం
### సమర్థించిన సుప్రీం కోర్టు





హైదరాబాద్,జనవరి24): అగ్రవర్ణ పేదలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న రిజర్వేషన్ల కల ఎట్టకేలకు నెరవేరబోతోంది. మూడేళ్ల కిందటే దేశవ్యాప్తంగా ఈ 10 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. ఇటీవల సుప్రీం కూడా ఇబిసి రిజర్వేషన్లను సమర్థించింది. నీట్ సందర్భంగా చారిత్రక తీర్పును ఇచ్చింది. దేశంలోని అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్లను కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించి దీన్ని అమల్లోకి తెచ్చింది. దీన్ని అమలు చేయాలో వద్దో రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. దాంతో బీజేపీ పాలిత రాష్ట్రాలు అమల్లోకి వచ్చినా, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఇప్పటివరకు అమల్లోకి రాలేదు. తాజాగా రిజర్వేషన్లను అమలు చేస్తామం టూ సీఎం కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని అగ్రవర్ణాల జనాభా 18 శాతానికంటే ఎక్కువ ఉందని ఆయా సంఘాల నేతలు వివరిస్తున్నారు. వీరిలో 90 శాతం రిజర్వేషన్లకు అర్హులు ఉంటారని విశ్లేషిస్తున్నారు. ఇదిలావుంటే ప్రకటనతో పాటు రిజర్వేషన్ల అమలు తీరుపై ప్రభుత్వం మరింత స్పష్టతని వ్వాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం బడుగు బలహీన వర్గాలకు రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఎస్సీలకు 15, ఎస్టీలకు 6, బీసీలకు 29.. మొత్తం 50 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. టీఎ?సపీఎస్సీ చేపట్టే వివిధ రకాల ఉద్యోగ ఖాళీల భర్తీలో ఈ 50 శాతం రిజర్వేషన్లను పాటిస్తోంది. ఇంజనీరింగ్, వైద్య, ఇతర విద్యా సంబంధిత సీట్ల భర్తీలోనూ ఇదే పద్ధతి అనుసరిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కోసం విద్యా కోర్సుల్లో 10 శాతం సీట్లను పెంచాల్సిందే. అంటే 110 సీట్లలో 50 ఎస్సీ, ఎస్టీ, బీసీలతో మిగతా 50 సీట్లను ఓపెన్ కాంపిటీషన్‌తో, 10 సీట్లను ఈడబ్ల్యూఎస్‌తో భర్తీ చేస్తారు. సెంట్రల్ పూల్ సీట్లను కేంద్రం ఇలాగే భర్తీ చేస్తోంది. దేశంలోని పలు రాష్ట్రాలు ఇలా 10 శాతం సీట్లను వివిధ కోర్సుల్లో పెంచి ఈడబ్ల్యూఎస్‌కు వర్తింపజేశాయని నిపుణులు చెబుతున్నారు.

# భారత్‌లో కొత్తగా 3,06,064 కరోనా కేసులు

### తాజాగా 439 మంది మరణించినట్లు ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి24: భారత దేశంలో కరోనా మమహ్మరి తీవ్రస్థాయిలో విజృంభిస్తోంది. చాపకింద నీరులా పాకుతుంది. రోజుకు లక్షల సంఖ్యల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. తాజాగా గడిచిన 24 గంటల్లో 3,06,064 కరోనా కేసులు నమోదు కాగా 439 మంది మరణించారు. చికిత్స నుంచి కోలుకుని 2,43,495 మంది డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 22,49,335కు చేరగా.. రోజువారీ పాజిటివిటి రేటు 20.75 శాతంగా ఉంది. రికవరి రేటు 93.07 శాతం నమోదయినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ అధికారికంగా వెల్లడించింది. సులు క్రమంగా పెరుగుతున్నాయి. ఆదివారంకంటే ఈరోజు 27,469 కేసులు తక్కువగా నమోదుకావడం ఊరటనిచ్చేవిషయం.

# సంపాదకీయం

మంగళవారం 25 జనవరి 2022

## గోవాలో వేడెక్కిన రాజకీయం

గోవా బీజేపీలో అసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. వచ్చే నెలలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి తన అభ్యర్థుల జాబితా ప్రకటించింది. రాష్ట్రంలోని మొత్తం 40 శాసన సభ స్థానాలకు గాను గురువారం 34 అభ్యర్థుల పేర్లు వెల్లడించింది . ఐతే, ఎప్పటి లాగే ఇది కొందరికి రుచించలేదు. దాంతో పార్టీలో అంతర్గత తిరుగుబాటు మొదలైంది.సిట్టింగ్ మినిస్టర్ తో పాటు మాజీ సిఎం కుమారుడు, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఒక డిప్యూటీ సీఎం భార్య పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేశారు. ఓ మాజీ ముఖ్యమంత్రి కూడా అదే బాటలో నడిచేందుకు సిద్ధమైనట్టు సమాచారం. ఈ నేతలందరూ తమ తమ నియోజకవర్గాలలో రెబల్ అభ్యర్థులుగా బరిలో దిగే యోచనలో ఉన్నారు.గోవా లోని ప్రమోద్ సావంత్ ప్రభుత్వంలో పిడబ్ల్యుడి మంత్రి దీపక్ పౌస్కర్, డిప్యూటీ స్పీకర్ ఇసిడోర్ ఫెర్నాండెజ్ , డిప్యూటీ సిఎం చంద్రకాంత్ కవ్లేకర్ భార్య సావిత్రి కవ్లేకర్, మాజీ ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ కుమారుడు ఉత్పల్ పారికర్ బీజేపీకి గుడ్‌బై చెప్పిన వారిలో ఉన్నారు.పార్టీ నుంచి బయటకు వచ్చిన ఉత్పల్ పారికర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పనాజీ నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. బీజేపీ నుంచి నిష్క్రమించటం కష్టమైన నిర్ణయమే అయినా తప్పలేదని అన్నారు. ఐతే, పనాజీ నియోజకవర్గంలో ఉత్తమ అభ్యర్థిని బరిలో దించితే తాను పోటి నుంచి వైదొలిగేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు ఉత్పల్.ఉత్పల్ తండ్రి మనోహర్ పారికర్ దాదాపు పాతకేళ్ళు ప్రాతినిధ్యం వహించిన పనాజీ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిత్వాన్ని ఆశించిన ఉత్పల్‌కు పార్టీ మొండిచేయి చూపటం తీవ్ర వేదనకు గురిచేసింది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతానని ఆయన ప్రకటించటం గోవా రాజకీయాలలో చర్చనీయాంశంగా మారింది.ఉత్పల్ పారికర్ కోరుకుంటున్న పనాజీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అటనాసియో మోన్సెరేట్ కు బీజేపీ టికెట్ ఇచ్చింది. ఈయన 2019లో కాంగ్రెస్‌ని వీడి బీజేపీలో చేరారు. ఐతే, ఆయనపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. మైనర్ బాలిక రేప్ కేసు కూడా ఉంది ఆయనపై. అలాంటి వ్యక్తికి బీజేపీ టికెట్ ఎలా ఇచ్చిందన్నది ఆయన ప్రశ్న.2019 లో మనోహర్ పరికర్ మృతితో పనాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. అప్పుడు కూడా ఉత్పల్‌కు పార్టీ టికెట్ దక్కలేదు. ప్రజా మద్దతు ఉన్నా కూడా తన అభ్యర్థిత్వాన్ని పార్టీ నిరాకరించింది. ఐనా పార్టీ నిర్ణయాన్ని గౌరవించానన్నారు.ఉత్పల్ పారికర్ రాజీనామాతో గోవా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆయనను తమ పార్టీ టికెట్ పైనే పోటీ చేసేలా నచ్చ చెప్పేందుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. పనాజీ కాకుండా వేరే చోటు నుంచి పోటీ చేయాలని పార్టీ సూచిస్తోంది. కానీ, తన తండ్రిని ఆదరించిన స్థానమే కావాలని ఆయన పట్టుపట్టారు. మరోవైపు, గోవాలో బలపడాలని ప్రయత్నిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఉత్పల్ పారికర్‌ని పార్టీలోకి ఆహ్వానించింది. ఆప్ అభ్యర్థిగా పనాజీ నుంచి పోటీ చేయాలని కోరింది. మరి ఆయన నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.నిజానికి, గత ఐదేళ్లలో గోవాలో జరిగినన్ని ఫిరాయింపులు మరెక్కడా జరగలేదు. మొత్తం నలభై మంది ఎమ్మెల్యేలలో 24 మంది పార్టీ మారారు. అంటే ఎన్నికైన శాసన సభ్యులలో 60 శాతం మంది గెలిచిన పార్టీకి పంగనామాలు పెట్టి మరో పార్టీలోకి మారారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఎన్నడూ ఇలా జరగలేదు.గత ఐదేళ్లలో గోవా శాసన సభ్యుల ఫిరాయింపులు చూస్తే ప్రజానిర్ణయానికి ఏమాత్రం విలువ లేదని అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో ఓటు అలంకార ప్రాయం మాత్రమే అని చెప్పటానికి ఇంతకన్నాగొప్ప ఉదాహరణ ఉంటుందా. రాజకీయ క్రీడలో ఎప్పుడూ నేతలే గెలుస్తారు..ప్రజలే ఓడిపోతారు.. ఓడిపోతూనే ఉంటాడు.2017-22 మధ్య కాలంలో ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలలో విశ్వజిత్ రాణే, సుభాష్ శిరోద్కర్, దయానంద్ సోప్టే కూడా ఉన్నారు. కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన వీరు తరువాత బీజేపీలో చేరారు. 2019లో పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌ని వీడి బీజేపీలో చేరారు. వారిలో సీఎల్పీ లీడర్ చంద్రకాంగ్ కేవ్లేలకర్ కూడా ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కాదుమహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజిపి) ఎమ్మెల్యేలు దీపక్ పౌస్కర్ (సంవోర్డెం), మనోహర్ అజ్‌గావ్‌కర్ (పెర్నెం) కూడా ఇదే సమయంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు.సాలిగావ్ కు చెందిన గోవా ఫార్వర్డ్ పార్టీ (జిఎఫ్‌పి) నేత జయేష్ సల్గోంకర్, మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి నాయక్ ఇటీవల అధికార బీజేపీలో చేరారు. మరో మాజీ సిఎం, కాంగ్రెస్ నాయకుడు లూయిజిన్‌హో ఫె లేరో ఇటీవల కాంగ్రెస్ నుంచి టీఎంసీలోకి వెళ్లారు. 2017లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) టికెట్‌పై గెలిచిన మాజీ సిఎం చర్చిల్ అలెమావో కూడా ఇటీవల టిఎంసికి మారారు.మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే అలెక్సో రెజినాల్డో లౌరెన్కో కూడా తృణమూల్ కండువా కప్పుకున్నాడు. అయితే, ఆయన టీఎంసీకి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలనుకున్నారు, కానీ తీసుకోలేదు. వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఈ మొత్తం ఫిరాయింపుల పర్వంలో కాంగ్రెస్ పార్టీయే అత్యధికంగా నష్ట పోయింది2017 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ 14 సీట్లు సాధించగా, బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ 13 సీట్లు గెలిచింది. ఐనా, అధిక స్థానాలు గెలిచిన కాంగ్రెస్‌కు అధికారం దక్కనీయకుండా పోస్ట్ పోల్ మేనేజ్‌మెంట్‌తో బీజేపీ తిరిగి పవర్‌లోకి వచ్చింది. ఈ ఐదేళ్లలో కాంగ్రెస్ బలం 17 నుంచి 2 సీట్లకు పడిపోగా..13 సీట్లు గెలిచిన బీజేపీ బలం 27కు చేరటం విచిత్రం.దీనిని కాంగ్రెస్ చేతకాని తనం అనాలో?బీజేపీ రాజనీతి అనాలో ఎప్పటికీ అర్థం కాదు. గత ఐదేళ్లలో జరిగిన జంపింగ్ జపాంగ్‌లను చూస్తే ఓటు ఎవరికి వేయాలో సామాన్యుడికి అర్థం కాదు. ఓటేసిన పార్టీలో అతడు ఎలాగూ చివరి వరకు ఉండడనే భావన ఇప్పటికే వచ్చింది. గోవా రాజకీయాలను చూస్తే ఇదే అర్థమవుతుంది

## అప్పుడు అప్పులు..ఇప్పుడు విరాళాలు

విజయవాడ, జనవరి 24, (న్యూస్ పల్స్)అప్పుల ఊబిలో కురుకు పోయి , ఇక అప్పులు పుట్టని స్థితికి చ్రుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు కసులకోసం కొత్త ఎత్తులు వేస్తోందా,అంటే అవుననే అంటున్నారు లోగుట్టు తెలిసిన రాజకీయ విశ్లేషకులు. ఏపీ ప్రభుత్వం పేరు చెపితే ఎక్కడా పైసా అప్పు పుట్టడం లేదు. అవకాశం ఉన్న వరకు అప్పు పాత్రలు అన్నింటినీ జగన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడోనే పూర్తిగా తుడిచేసింది.(గిట్టని వాళ్ళు అయితే నాకేసిందని అంటారనుకోండి అది వేరే విషయం,) ఇక ఎక్కడా రూపాయి కాదు కదా, హాఫ్ రూపీ అప్పు కూడా పుట్టే పరిస్థితి లేదనేది అందరికి తెలిసిన విషయమే. ర్రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని స్వయంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పార్లమెంట్ ఉభయ సభలలో వైసేపీ నాయకులు ఒకటికి రెండు సార్లు గోడు వెళ్ళబోసుకున్నారు. సో, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి అధ్వాన్నంగా ఉందని కానీ, అప్పులు పుట్టని దుస్థితి ఉందని గానీ , వేరే ఎవరూ చెప్పనక్కరలేదు. అందుకే, ఇక ఇలా కాదని, ఏపీ ప్రభుత్వం కాసు కొత్త ఎత్తులు వేస్తోందని విస్వవసనీయ వర్గాల సమాచారం. అప్పులు ఇవ్వకపోతే ఇవ్వక పోయారు, విరాళాలు అయినా ఇవ్వండని, దేశీయ, అంతర్జాతీయ దాతృత్వ సంస్థలను వేడుకునేందుకు, ఏపీ ప్రభుత్వం సిద్దంవుతోందని అధికార వర్గాల సామాచారం. ప్రస్తుతానికి, నాడు ? నేడు పేరుతొ అమలవుతున్న పాఠశాల భవనాల రంగులు, హంగులు కార్యక్రమానికి, అదనపు తరగతి గదుల నిర్మాణానికి దాతలనుంచి విరాళాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. పాఠశాలలో ఆవసరం మేరకు అదనపు తరగతి గదుల నిర్మాణానికి, రూ.6321 కోట్లు అవసరమని గుర్తించి ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ దాతృత్వ సంస్థల నుంచి విరాళాలుసేకరించాలని నిర్ణయించిందని తెలుస్తోంది. ఇందుకు సంబందించిన విధివిధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలోనే విడుదల అవుతాయని, అదికార వర్గాలు అంటున్నాయి. అయితే జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్నఈ నిర్ణయం వెనక చాల పెద్ద కుట్ర ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విదేశీ విరాళాల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆంక్షలను కఠినతరం చేసింది. దేశంలో ఇంచుమించుగా ఆరు వేల వరకు స్వచ్చంద సంస్థల లైసెన్సులను కేంద్రహోమ్ శాఖ రద్దు చేసింది. అంటే ఆ సంస్థలకు ఇక విదేశాల నుంచి విరాళాలు రావు. ఇందులో టీటీడీ సహ, ఐఐటీ ఢీల్లీ, జమియా మిలియా ఇస్లామియా, నెహ్రూ మెమోరియల్ మ్యూజియం వంటి సంస్థలు ఉన్నా,

సేవా కార్యక్రమాల ముసుగులో మతమార్పిడులకు పాల్పడే, క్రైస్తవ సంస్థలే ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా, ఏపీలో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత క్రైస్తవ మత ప్రచారం, మత మార్పిడులు ఏ స్థాయిలో జరుగుతున్నాయో వేరే చెప్పనక్కరలేదు. ఈ నేపథ్యంలోనే నాడు ? నేడు పేరిట విదేశీ మిషనరీలకు బ్యాక్ డోర్ ఎంట్రీ కలిపించేందుకు, జగన్ రెడ్డి ఈ ఎత్తు వేశారా, అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇందుకు సంబందించిన విధివిధానాలు వెలువడితేనే గానీ, అసలు కుట్ర ఏమిటన్నది తేలదు. స్వచ్చంద సంస్థలు ఇచ్చే విరాళాలను ప్రభుత్వం నేరుగా సేకరిస్తుందా, లేక అప్పుల కోసం ఏపీ డెవలప్మెంట్ కార్పొరేషన్ పేరిట,ఒక సూట్ కేసు సంస్థను ఏర్పాటు చేసిన విధంగా విరాళాల సేకరణకు మరో సూట్ కేసు సంస్థను ఏర్పాటు చేస్తుందా, అనేది తేలితే గానే, విరాళాల అసలు రంగు బయట పడదని అంటున్నారు. అయితే, అంతర్జాతీయ క్రైస్తవ మిషనరీలతో వైఎస్సార్ కుటుంబానికి ఉన్న సంబంధాల దృష్ట్యా అనుమానాలకు బలం చేకూరుతోందని అంటున్నారు.

## రోజుకు 12 కోట్ల ఆదాయం



విజయవాడ, జనవరి 24, (న్యూస్ పల్స్)సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కు కళ్లు చెదిరే ఆదాయం లభించింది. రికార్డు స్థాయిలో ఆదాయం సాధించింది. 12 రోజుల్లో ఏకంగా రూ. 144 కోట్ల మేర ఆదాయం లభించింది. ఈ మేరకు ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) ద్వారకా తిరుమలరావు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు ఎండీ ధన్యవాదాలు తెలిపారు.సంక్రాంతి సీజన్లో ఆర్టీసీకి రూ.144 కోట్ల లాభాలు వచ్చినట్లు ఎండీ ద్వారకా తిరమలరావు తెలిపారు. జనవరి 7 నుంచి 18వ తేదీవరకు బస్సులను నడిపినందు వల్లే ఈ లాభాలు సాధించినట్లు ఆయన వెల్లడించారు.సంక్రాంతికి ఏపీలోని అన్ని ప్రాంతాల నుంచి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, అమలాపురం, రాజమండ్రి, పాలకొండ, భీమవరం, కనిగిరి, గుడివాడ, మాచర్ల, నెల్లూరు, చిత్తూరు, పులివెందుల, నంద్యాల, కదిరి పట్టణాలకు 5,422 ప్రత్యేక బస్సులు నడిపినట్లు ద్వారకా తిరుమలరావు వివరించారు.ఇప్పటి వరకు సుమారు 1,350 బస్సులు ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు నడపగా.. 4,072 బస్సుల్ని రాష్ట్రంలోని దూర ప్రాంతాలు, జిల్లా కేంద్రాలు, అన్ని ముఖ్యమైన పట్టణాలకు బస్సులు నడిపినట్లు ద్వారకా తిరుమలరావు తెలిపారు. జనవరి 17న అత్యధిక సంఖ్యలో 36 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించడం వల్ల రూ. 15.40 కోట్ల అత్యధిక ఆదాయం వచ్చాయన్నారు.పొరుగు రాష్ట్రాలలోని విద్యా సంస్థలకు జనవరి 31వ తేదీ వరకు సెలవులు పొడిగించినందున ప్రయాణికుల అవసరాల మేరకు ప్రతి రోజూ అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఇతర రాష్ట్రాలకు తగినన్ని బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ తెలిపింది. అయితే చెన్నై, బెంగుళూరుల నుంచి కోవిడ్ థర్డ్ వేవ్ కారణంగా ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గినట్లు వివరించారు.ఈ బస్సులన్నింటిల్లో ట్రాకింగ్ సదుపాయం కల్పించినందున, 24ఔ7 కాల్ సెంటర్ సేవల ద్వారా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ వారి గమ్యస్థానములకు సకాలంలో సురక్షితముగా చేరవేస్తునట్లు ద్వారకా తిరుమలరావు తెలిపారు.

## వేతన వెతలు...

గుంటూరు, జనవరి 24, (న్యూస్ పల్స్)ఎవరికన్నాఆసక్తి ఉంటే ఉంటే జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో, ఎన్నికల ప్రచార సభల్లో చేసిన ప్రసంగ వీడియోలను చూడండి... ఈ ప్రసంగాలలో జగన్మోహన్ రెడ్డి, చేతులు, చూపులు విభిన్న భంగిమల్లో తిప్పుతూ, బహుముఖ విన్యాసాలు చేస్తూ, ప్రతి అక్కకు, ప్రతి చెల్లికీ అంటూ మొదలు పెట్టి ప్రతి తాతకు, ప్రతి అవ్వకు అందరికీ అన్నీ చేస్తానని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పుడు అందరితో పాటు అవ్వలు,తాతలను కూడా వదలలేదు. అందరితో పాటు పింఛనుదార్లను కూడా వదల కుండా వారికీ పీఅర్సీ వాతలు పెట్టారు. అందుకే, వృద్ధల గొంతులు కోశారు, అనే ఆవేదన పింఛనుదార్లు వ్యక్తపరుస్తున్నారు. అంతేకాదు, జగన్ రెడ్డి దేవుని పేరిట ఆడిన అబద్ధాలను నమ్మి, ఓటేసిన పాపానికి, 'దేవుడు' తమకు తగిన శిక్షే వేశారని, తాతలు, అవ్వలు వాపోతున్నారు. వివరాలలోకి వెళితే, రాష్ట్ర ప్రభుత్వం అర్థ రాత్రి విడుదల చేసిన కొత్త వేతన సవరణ ఉత్తర్వులతో ఉద్యోగుల నడ్డి విరిచింది. అలాగే, ఉద్యోగులతో పాటుగా పింఛనుదారులను దారుణంగా దెబ్బ తీసింది. వృద్ధాప్యంతో నానా అవస్థలు పడుతున్న పింఛనుదారుల పించనుకూ కోతలు విధించింది. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు 70 ఏళ్ల వయసు నిండిన వృద్ధ పింఛనుదార్లకు ఇచ్చే అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ మొత్తంలో జగన్ రెడ్డి ప్రభుత్వం కోతలు విధించింది. అదే విధంగా వయసుతో పని లేకుండా, ఐఆర్ కన్నా ఫిట్‌మెంట్ తగ్గించడంతో పింఛనుదారులు తమకు వాస్తవంగా రావలసిన మొత్తం కంటే, ఇప్పటికే అధికంగా తీసుకున్నారని, ఆ మొత్తాన్ని రికవరీ చేస్తామని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. ముమ్మందు ఇచ్చే కరవు భత్యం (డీఆర్) నుంచి ఈ మొత్తాన్ని మినహాయించుకుంటామని తెలిపింది.ఇలా వడ్డించిన విస్తరిలోంచి నోటి కాడి కూడును ఎగరేసుకు పోవడం ఏమిటని, వృద్ధ పించారుదారులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.ఈ పాపం ఉరికే పోదని శపిస్తున్నారు.ఇంతవరకు ఎప్పుడూ కూడా ఇలా, ఉద్యోగులు, పింఛనుదారుల నుంచి ఇచ్చిన మొత్తాన్ని వెనక్కి తీసుకున్న సందర్భం లేదని అంటున్నారు. ఇలా, ఇచ్చిది తీసుకునే కొత్త విధానం కారణంగా కొందరు పింఛనుదారులు లక్ష రూపాయల

వరకు కూడా నష్టపోతున్నారని, పింఛనుదారుల సంఘాల ప్రతినిధులు అంటున్నారు. అంటే వీరెవరికీ భవిష్యత్తులో డీఆర్ రూపంలో కొత్తగా ప్రయోజనం దక్కే అవకాశం లేదని విశదమవుతోందని విశ్లేషకులు, పింఛనుదార్లు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇవ్వన్నీ ఒకెత్తు అయితే, శవాల మీద పేలాలు ఏరుకోవడం అనే సామెతను గుర్తు చేసే విధంగా, పింఛనుదారు మరణిస్తే ప్రభుత్వం ఇచ్చే అంత్యక్రియల ఖర్చులకు కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం కోతలు పెట్టింది. ఇంతవరకు పింఛనుదారులు చనిపోతే, అత్యక్రియల ఖర్చుల కోసంగా ప్రభుత్వం,కనీస మొత్తం రూ.15 వేలకు తగ్గకుండా ఒక నెల పింఛను ఇస్తోంది. అయితే ఇప్పుడు, నెల పింఛను ఎంతున్నా, కనిష్టంగా రూ 15లు గరిష్ఠంగా రూ.20 వేలు మించకూడదని కొత్త ఉత్తర్వులలో పేర్కొన్నారు. అంటే నెల పింఛను రూ. 20, రూ.50 వేలు అంతకు ఎక్కువ ఉన్నా, అంత్యక్రియలకు ఇచ్చేది మాత్రం ఆ రూ. 20 వేలు మాత్రమే. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంతలా ఎందుకు కక్కుర్తి పడుతోంది ..ఎందుకు తాతలు, అవ్వలను సైతం క్షోభకు గురి చేస్తోంది? అంటే వినాశకాలే విపరీత బుద్ధి .. అనే సమాధానమే వస్తోంది.

## కొడాలి నాని వ్యవహారంతో తలనొప్పి



విజయవాడ, జనవరి 24, (న్యూస్ పల్స్)కొడాలి నాని చంద్రబాబుకు కొరుకుడు పడని నేత. విపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్న నాని టార్గెట్ అంతా చంద్రబాబు మాత్రమే. నందమూరి కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ముద్రపడిన నానిని కమ్మ సామాజికవర్గం నుంచి గత ఎన్నికల్లో వేరు చేయాలని చూసినా అది సాధ్యం కాలేదు. నానికి పార్టీలకతీతంగా అభిమానించే వారు ఉండటవే అందుకు కారణం. గుడివాడ నియోజకవర్గంలో కొడాలి నాని పేరు పెట్టి పిలిచే వారు అనేక మంది ఉంటారు. వీరంతా ఏ సామాజికవర్గమైన నానిపై వ్యక్తిగత అభిమానంతోనే ఆయనకు వెన్నంటి ఉంటారు.నియోజకవర్గంలో కొడాలి నాని ఒకరి దగ్గర చేయి చాచరు. ఎవరు ఏమి అడిగినా కాదనరు. తనను అభిమానించే వారిని ఎంత ప్రేమిస్తారో వ్యతిరేకించే వారు అంత ద్వేషిస్తారు. అలాంటి కొడాలి నాని తన సామాజికవర్గమైనా తలనొప్పిగా మారాడన్నది చంద్రబాబు ఆలోచన. గుడివాడను కొట్టగలిగితే జిల్లాలో అన్ని నియోజకవర్గాలు తమ చేతికి వస్తాయని చంద్రబాబు అంచనా. అందుకోసమే కొడాలి నాని విషయంలో ఏ చిన్న విషయంపైనైనా చంద్రబాబు తన టీంను రంగంలోకి దింపుతారు. గుడివాడలో క్యాసినోను ఏర్పాటు చేశారన్నది టీడీపీ ప్రధాన ఆరోపణ. కొడాలి నాని ఐదు వందల కోట్లు సంపాదించారని విమర్శలు చేస్తున్నారు. కేవలం మూడు రోజుల్లో ఐదు వందల కోట్లు సంపాదించడం సాధ్యమేనా? నమ్మశక్యంగా లేదు. అయినా టీడీపీ నేతలు చెబుతుండటంతో నమ్మాల్సిందే. అయితే కొడాలి నాని గత నెల 6వ తేదీన కరోనా సోకడంతో ఆయన హైదరాబాద్ వెళ్లి ఆసుపత్రిలో చేరారు. అక్కడ వారం రోజులున్నారు. పండగ తర్వాత మాత్రమే కొడాలి నాని గుడివాడ వచ్చారు. . తన కె కన్వెన్షన్ సెంటర్ లో అసలు క్యాసినో ఏర్పాటు చేయలేదని, నిరూపిస్తే ఆత్మహత్య చేసుకుంటానని కొడాలి నాని సవాల్ విసిరారు. అయితే ఈ విషయాన్ని వదిలిపెట్టబోమని, న్యాయస్థానాలను అయినా ఆశ్రయిస్తామని టీడీపీ నేతలు చెబుతున్నారు. కొడాలి నానిని కట్టడి చేయడానికి టీడీపీకి క్యాసినో అంశం ఆయుధంగా దొరికిందనే చెప్పాలి. అయితే వచ్చే ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయో తెలియదు కాని కొడాలి నాని మాత్రం కొరుకుడు పడకపోవడం వల్లనే టార్గెట్ అయ్యాడని చెప్పాలి.

## ఇక సకల జనుల సమ్మెనా...

విజయవాడ, జనవరి 24, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు అనూహ్యమైన ఐక్యత చూపిస్తున్నారు. ఇప్పటి వరకూ ఉద్యోగ సంఘాల నేతల్లో విభేదాల కారణంగా ఏకతాటిపైకి వచ్చి చేసిన పోరాటాలేమీ లేవు. చివరికి పీఆర్సీ పోరాటంలోనూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. పోటీ సంఘాలు తెరపైకి వచ్చాయి. అయితే ఇప్పుడు ఏ ఒక్కరూ కూడా తమకు అన్యాయం జరగడం లేదని భావించడం లేదు. అత్యంత దారుణంగాప్రభుత్వం మోసం చేసిందని.. ఇది అంగీకరిస్తే ఇక తమకు భవిష్యత్ ఉండదనే అభిప్రాయానికి వచ్చారు. అందుకే అన్ని ఉద్యోగ సంఘాల నేతలు ఒకే తాటిపైకి వచ్చారు. ఉద్యోగులు కూడా అన్ని శాఖల వాళ్లు.. సమ్మెకు సిద్ధమవుతున్నారు.ఉద్యోగులంతా ఆందోళనల్లో పాల్గొననున్నారు. ప్రజారోగ్య సిబ్బందితో పాటు ఆర్టీసీ ఉద్యోగులు కూడా తాము కూడా సమ్మెలో పాల్గొంటామని చెబుతున్నారు.

సోమవారం సీఎస్‌కు సమ్మె నోటీసు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఒక్క పోలీస్ డిపార్టుమెంట్ మినహా అన్ని శాఖలూ సమ్మెలోకి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. ఏ ఒక్కరూ ప్రభుత్వం విషయంలో సానుకూలంగా లేరు. ప్రజలకు ఇబ్బందులు పేరుతో ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి కొంతమందిని అయినా వెనక్కి తగ్గించే ప్రయత్నం చేసినా తగ్గ కూడదని భావిస్తున్నారు. సకల జనుల సమ్మె అంటూ జరిగితే.. తెలంగాణ ఉద్యమం తర్వాత ఇదే మొదటి సారి అనుకోవాలి. ఉమ్మడి రాష్ట్రంలో సకల జనుల సమ్మె సక్సెస్ అయింది. రాష్ట్రాన్ని సాధించారు. దాని వల్ల ఏపీ ఉద్యోగులకు అప్పట్లో మేలు జరిగింది. నలభై మూడు శాతం పీఆర్సీ వచ్చింది . కానీ ఇప్పుడు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏపీ ఉద్యోగులే సకల జనుల సమ్మె చేయాల్సి వస్తోంది. సమ్మె నివారణకు ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నాలు చేస్తుందన్నది ఇప్పుడు కీలకం. హెచ్ఆర్ఏను మళ్లీ సాధారణ స్థితికి తీసుకొచ్చే ప్రశ్నే లేదని సీఎం తేల్చి చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ వ్యూహం ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరం. ఉద్యోగుల సమ్మెను పట్టించుకోకుండా ప్రజల ఇబ్బందులను వారికి వదిలేసి.. ఉద్యోగుల సమ్మె వల్ల మీకు ఈ కష్టాలు అని.. వారిపై వ్యతిరేకత పెంచే వ్యూహాన్ని ప్రభుత్వం అమలు చేయవచ్చని అంచనా వేస్తున్నారు

## సజ్జల కాంట్రావర్సీ



విజయవాడ, జనవరి 24, (న్యూస్ పల్స్)ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది. ఆయన ఇంతకు ముందు వరకూ ప్రతి విషయాన్ని మీడియాతో చెప్పే బాధ్యత తీసుకునేవారు. చంద్రబాబుకు కౌంటర్‌ఇచ్చే బాధ్యత కూడా ఆయనే తీసుకునేవారు. పీఆర్సీ అంశం పూర్తిగా ఆయనే హ్యాండిల్ చేశారు. అనేక సార్లు మీడియా ముందుకు వచ్చి చెప్పారు. ఇప్పుడు పరిస్థితి ఒక్క సారిగా చేయి దాటిపోయింది. ఉద్యోగులు సమ్మెకు వెళ్ళిపోతున్నారు. కానీ ఇప్పుడు మాత్రం తెర ముందుకు సజ్జల రామకృష్ణారెడ్డి రావడం లేదు. ఇతర మంత్రుల్ని పంపి? అన్ని రకాల కామెంట్లు చేయిస్తున్నారు. ఇప్పుడు సజ్జల తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారా అన్న చర్చ జరుగుతోంది. వైసీపీలోనూ ఇదే టాపిక్ అందరి మధ్యలోనూ వస్తోంది. అధికారవర్గాల్లో జగన్ కన్నా సజ్జలకే పలుకుబడి ఎక్కువ. ఎందుకంటే ఎక్కువగా ఆయన చేతుల మీదుగానే సాగుతూ ఉంటాయి. కానీ చివరికి వచ్చే సరికి వైఫల్యం ఏమైనా ఉంటే? అది ఆయన మీదకు రాకుండా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడీ ఉద్యోగుల అంశం చిన్నదిగా లేదు.. చాలా పెద్దదైపోయింది. అన్ని రకాల ఉద్యోగులు సమ్మెకు వెళ్తున్నారు. అదే జరిగితే ప్రభుత్వం తీవ్రమైన ఇబ్బందుల్లో పడినట్లే అవుతుంది. ఇప్పుడు సజ్జల జోక్యం చేసుకుని.. ఏదో ఒకటి చేయాల్సింది పోయి సైలెంటయ్యారు. ఉత్తుత్తికే వేసివట్లుగా చెబుతున్న కమిటీలో ఆయనో మెంబర్‌గా చెబుతున్నారు కానీ.. ఆ కమిటీలో ఉందో లేదో.. తెలియదని.. కేబినెట్‌లో నిర్ణయం తీసుకోలేదని పేర్ని నాని చెబుతున్నారు. మొత్తం వ్యవహారం డీల్ చేసింది సజ్జల కాబట్టి? బాధ్యత కూడా ఆయనే తీసుకోవాలన్న చర్చ కూడా వైసీపీలోనే నడుస్తోంది. తగ్గింపుతో కొత్త జీతాలుఏపీ ప్రభుత్వం పీఆర్సీపై ఉద్యోగుల్ని నచ్చ చెప్పేందుకు కమిటీ వేశామని చెబుతోంది చెబుతున్నా..తమ నిర్ణయాల విషయంలో మాత్రం వెనక్కి తగ్గడం లేదు. కేబినెట్ భేటీలో పీఆర్సీకి ఆమోద ముద్ర వేసేసి.. కొత్త పే స్కేళ్లతోనే జీతాలు చెల్లించేలా మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్.రావత్ ఈ ఉత్తర్వులను జారీ చేశారు. 11 వ పీఆర్సీ ప్రకారం కొత్త పే స్కేళ్లతోనే జనవరి జీతాలు చెల్లించేలా బిల్లుల తయారీకి డ్రాయింగ్ డిస్బర్స్‌మెంట్, ట్రెజరీ, సీఎఫ్ఎంఎస్ అధికారులను సర్కారు ఆదేశించింది. ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్‌ను అనుసరించి బిల్లులను చెల్లించాలని స్పష్టం చేసింది. 2018 జులై 1 నుంచి 2021 డిసెంబర్ 31 వరకు సర్వీస్ గణించాలని ఆదేశాలు జారీ చేసింది. కొత్త సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయాలని సూచించింది. 25వ తేదీగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆయా శాఖలకు ప్రభుత్వం స్పష్టం చేసింది. డీడీవోలకు కొత్త పే రోల్స్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. అయితే ఉద్యోగులు ఎవరూ తాము ఆ పని చేసేందుకు అంగీకరించడం లేదు. తమపై ఒత్తిడి తేవొద్దని అంటున్నారు. ఉద్యోగుల ఉద్యమానికి తాము కూడా సంఘీభావం తెలుపుతున్నామని.. ట్రెజరీ.. పే అండ్ అకౌంట్స్ ఉద్యోగులు చెబుతున్నారు.

# లక్ష్యాలకు దూరంగా ఓటీఎస్ వసూళ్లు

ఏలూరు, జనవరి 24, (న్యూస్ పల్స్)4 వేల కోట్ల ఓటీఎస్ లెక్క. స్పందన చూస్తే బొక్క. అందుకే, ఓటీఎస్ అట్టర్ ఫ్లాప్ అంటున్నారు. ఏదేదో అనుకుంటే.. ఇంకేదో జరుగుతోందంటూ జగనన్న దిగాలు పడుతున్నారు. మాట తప్పి.. మడిమ తిప్పి.. ఓటీఎస్ పేరుతో పేదలనే దోచుకోవాలని చూసిన జగన్ రెడ్డికి ప్రజలు దిమ్మతిరిగే ఝలక్ ఇస్తున్నారు. ఓటీఎస్ కట్టేదేలేదు... పో పొమ్మంటున్నారు. అధికారులు ఎంత ఒత్తిడి తెస్తున్నా.. ఎంతగా బెదిరింపులకు పాల్పడుతున్నా.. జనాలు మాత్రం పదివేలు కాదుకదా.. పైసా కూడా కట్టమంటూ కమిటెడ్ గా ఉంటున్నారు.గతంలో ప్రభుత్వ స్థలాల్లో గూడు నిర్మించుకున్న నిరుపేదలకు ఫ్రీగా క్రమబద్ధీకరణ చేస్తానన్న ఏపీ సీఎం జగన్ మాట తప్పారు.. 100 చదరపు గజాల లోపు ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకున్న పేదలకు ఒక్క రూపాయికే క్రమబద్ధీకరిస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి సర్కార్ దాన్ని ఇప్పుడు వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్)లా మార్చేయడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. ఎప్పుడో దశాబ్దాల క్రితం గూడు కట్టుకుని కాలం వెళ్లదీస్తున్న నిరుపేదల నుంచి కూడా కోట్లాది రూపాయలు కొట్టేయాలని ఓటీఎస్ పథకం తీసుకొచ్చిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓటీఎస్ పథకం పేరు చెప్పి ఏపీలో ఏకంగా 4 వేల కోట్ల రూపాయలు కొట్టేయాలనే సర్కార్ కుటిల యత్నానికి నిరుపేదల నుంచి స్పందన రాకపోవడం గమనించాల్సిన అంశం. 'వసూళ్ల' పథకాన్ని 'మేలు' చేసే పథకంగా చూపించేందుకు వైసీపీ సర్కార్ ఎంతగానో యత్నించింది. అయితే అది మంచి పథకం కాదు.. ముంచే పథకం అని జనం పసిగట్టేసినటు ట్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో సీఎం జగన్ గత డిసెంబర్ 21న ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన ఓటీఎస్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముందు వరకు 15.4 కోట్ల రూపాయలు క్రమబద్ధీకరణ ఫీజుగా నిరుపేదలు సమర్పించుకున్నారు. అయితే.. జగన్ సభ తర్వాత ఓటీఎస్ కు పూర్తిగా స్పందన తగ్గిపోయింది. సభ తర్వాత 20 రోజుల్లో ప్రభుత్వ ఖజానాకు కేవలం 5 లక్షల రూపాయలు రాబట్టేందుకు గ్రామ స్థాయి నుంచీ అధికారులు కిందా మీదా పడి పిల్లిమొగ్గలు వేయాల్సి వచ్చింది. ఓటీఎస్ కు స్పందన ఎంతలా తగ్గిపోయిందో అర్థం చేసుకోవనికి ఈ గణాంకాలే నిదర్శనం. జగన్ సర్కార్ కుటిల యత్నంపై నిరుపేదలు నీళ్లు చల్లేశారు. ఓటీఎస్ వసూళ్లు తగ్గిపోవడంతో నిధులు ఇంకే విధంగా సమీకరించుకోవాలో అంతు చిక్కక ప్రభుత్వ పెద్దలు తలలు పట్టుకునే పరిస్థితి వచ్చిందంటున్నారు. అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలంలో కాస్త గూడు కట్టుకున్న వారిని ఓటీఎస్ పథకం కింద డబ్బులు కట్టాలని వెళుతున్న గ్రామస్థాయి అధికారులపై పలుచోట్ల నిరుపేదలు చిందులు తొక్కుతున్నారు. ఏనాడో తాళి కట్టి.. కాపురం చేసుకుంటున్న తన భార్యతో జగన్ సర్కార్ మళ్లీ పెళ్లి చేస్తానన్న చందంగా ఉందంటూ ఒక పెద్దాయన నిప్పులు చెరిగిన వైనం మీడియాలో వైరల్ అయింది. ఓటీఎస్ కట్టాలంటూ గ్రామ స్థాయిలో అధికారులు చేస్తున్న అరాచకాలు అన్నీ ఇన్నీ కావు.. వృద్ధులు, వికలాంగులు అని కూడా చూడకుండా ఓటీఎస్ అంటూ నిరుపేదలను సతాయిస్తున్న సంఘటనలు ప్రతిరోజూ మీడియాలో వస్తున్నాయి. చివరికి ఓ వృద్ధురాలు అయితే.. ఓటీఎస్ కట్టాలంటూ ఇబ్బంది పెట్టిన అధికారులపై శివతాండవమే చేసింది. 'ఎన్నికలకు ముందు ఓటీఎస్ విషయం చెప్పారా? వాడొచ్చి అడిగినా తాను ఇలాగే చెబుతా' అంటూ ఆ వృద్ధురాలు నిప్పులు తొక్కడంలో వాస్తవం ఉ ందనిపిస్తోంది.ఓటీఎస్ తుస్ అనడానికి మరో రీజన్ కూడా ఉంది. జగన్ సభకు ముందు గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది పూర్తి స్థాయిలో విధుల్లో ఉన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రెండేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న తమను క్రమబద్ధీకరించడం లేదు సరికదా.. కనీసం ప్రొబేషన్ అయినా ప్రకటించకపోవడంతో వారు గుర్రుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల ఫిట్ మెంట్ ప్రకటించిన జగన్ రెడ్డి సర్కార్ తమను అస్సలు పట్టించుకోకపోవడంతో విధులకు గైర్హాజరవుతున్నారు. దీంతో ఓటీఎస్ డబ్బుల వసూలులో కీలక పాత్ర పోషించే గ్రామ, వార్డు స్థాయి యంత్రాంగం పట్టించుకోకపోవడంతో కూడా ఓటీఎస్ తుస్సుమనడానికి కారణం అని విశ్లేషణలు వస్తున్నాయి.జగన్ రెడ్డి సర్కార్ ఇచ్చిన జీఓ 225 ప్రకారం డిమాండ్ నోటీసులు అందుకున్న నిరుపేదలు ఫీజులు కడితే ఖజానాకు దాదాపు 4 వేల కోట్లు వస్తాయనేది అధికారులు చెబుతున్న మాట. ఇలా పట్టణ శివారు ప్రాంతాలు, మురికివాడలు, సుదూర ప్రాంతాల్లో ఇళ్లు కట్టుకున్న వారికి డిమాండ్ నోటీసులు పంపింది. ఉచిత క్రమబద్ధీకరణ అర్హతను 100 చదరపు గజాల నుంచి 75 చదరపు గజాలకు తగ్గించేసి ఫ్రీ రెగ్యులేషన్ జాబితాలోకి వేలాది మందికి ఛాన్స్ లేకుండా చేయడం జగన్ సర్కార్ కే చెల్లిందనే విమర్శలు రావడం గమనార్హం. ఉచిత క్రమబద్ధీకరణ జాబితాలోకి రాని వారంతా స్థానిక మార్కెట్ రేట్ ప్రకారమే ఫీజు చెల్లించాలని వైసీపీ సర్కార్ పెట్టిన కండిషన్ ఎందరో నిరుపేదలకు తలకు మించిన భారంగా మారింది.ఓటీఎస్ ఫీజుల నెపంతో నిరుపేదల నుంచి కూడా నిధులు పిండేయాలన్న వైసీపీ సర్కార్ కుటిలయత్నానికి పెద్ద గండే పడడానికి మరో కారణం కూడా ఉంది. పేదల వద్ద లక్షలాది రూపాయలే ఉంటే ప్రభుత్వ భూముల్లో ఎందుకు గూడుకటు ట్కుంటారు? ఓటీఎస్ పేరుతో నిరుపేదల్ని సర్కార్ సతాయిస్తే.. లక్షల రూపాయ లు ఇప్పుడు ఎక్కడి నుంచి తెచ్చి కడతారనే ప్రాథమిక అవగాహన కూడా ఈ సర్కార్ కు లేదా? అని పలువురు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఓటీఎస్ అమలయ్యే పనేనా? అనే పెద్ద ప్రశ్న తెర మీదకు వస్తోంది.

# రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు



నెల్లూరు నెల్లూరు సుందరయ్య కాలనీ హైవే క్రాసింగ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమం గా వుంది. నెల్లూరు సుందరయ్య కాలనీ హైవే క్రాసింగ్ వద్ద సుళ్లూరుపేట నుంచి నెల్లూరు వైపు వస్తున్న దంపతులను అదే మార్గం గుండా వెనుక వైపు నుంచి వస్తున్న మరొక బైక్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. వెనుక వైపు నుంచి వస్తున్న వ్యక్తి మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

## విద్యుత్ షాక్ రైతుకు తీవ్రగాయాలు

పరిగి వికారాబాద్ జిల్లా దోమ మండలం రాకొండలో విద్యుత్ షాక్ తో రైతు పిల్లి అంజిలయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. పొలం బోరు బిల్లు ఏడు వేలు ఉండడంతో విద్యుత్ బిల్లు కట్టాలని లైన్ మెన్ శ్రీనివాస్ డిమాండ్ చేశాడు. రెండు వేలు మాత్రమే తన దగ్గర ఉన్నాయని ఆ రెండు వేలు కడతానని అంజిలయ్య చెప్పినా న వినకుండా లైన్ మెన్ విద్యుత్ సరఫరా కట్ చేసి వెళ్లిపోయాడు. నీళ్లు లేకపోవడంతో తన పొలం ఎండిపోతుందన్న భయంతో ఆదివారం రాత్రి సాయంత్రం తానే విద్యుత్ సరఫరా ఇచ్చే క్రమంలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాల పాలయ్యాడు. బాధితుడిని చికిత్స కోసం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శ్రీశైలంలో వైభవంగా శీతల హోమం నిర్వహించిన దేవస్థానం

శ్రీశైలం శ్రీశైలంలో లోక కల్యాణార్థం దేవస్థానం కరోన కట్టడిలో భాగంగా శీతల హోమం నిర్వహించింది అమ్మవారి యగశాలలో ముందుగా సంకల్పపఠనం జరిపి కార్యక్రమం నిర్విఘ్నగా జరిగేందుకు గణపతి పూజ నిర్వహించారు అనంతరం ఆయా హోమ సంబంధించిన కార్యక్రమలు నిర్వహించి అర్చకులు ఈ హోమము 7 రోజులపాటు జరగనుండగా కరోనా సంక్షోభం వలన ప్రస్తుతం ఏర్పడిన విపత్కర పరిస్థితులు తొలగిపోయి అందరికీ ఆయురారోగ్యాలు చేకూరాలనే సంకల్పంతో రాష్ట్ర దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ హోమం జరుపుతున్నట్లు దేవస్థానం ఈవో ఎస్.లవన్న తెలిపారు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో వుంచుకుని భౌతిక దూరం పాటిస్తూ పరిమితి సంఖ్యలో అర్చకస్వాములు,వేదపండితుల హోమం నిర్వహిస్తామన్నారు ఈ హోమం ఒకవారం పాటు నిర్వహిస్తామని తర్వాత ఒక వారం విరామం తరువాత తిరిగి పునప్రారంభిస్తామని ఆలయ ఈవో ఎస్.లవన్న తెలిపారు....

## దమ్ముంటే రా తేల్చుకుందాం

**మంత్రి కొడాలి నానిపై టీడీపీ నేత బుద్దా వెంకన్నసవాల్**

విజయవాడ జనవరి 24 మంత్రి కొడాలి నానిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ దమ్ముంటే రా తేల్చుకుందాం అంటూ మంత్రికి సవాల్ విసిరారు. రాష్ట్రంలో మంత్రులు రౌడీల భాషను వాడుతున్నారని, చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నోరుపారేసుకుంటున్నారని, ఇకపై ఆయన భాషలోనే మేము కూడా సమాధానం ఇస్తామని బుద్దా వెంకన్న అన్నారు.గుడివాడలో ఇంత జరిగినా రాష్ట్ర డీజీపీ స్పందించరా? అని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే టీడీపీ వారిపై కేసులు పెడతారా? అంటూ నిలదీశారు. చట్టం ముఖ్యమా?.. తాడేపల్లి ఆదేశాలు ముఖ్యమా?.. సంస్కారం లేకుండా చంద్రబాబును తిడుతుంటే చోద్యం చూస్తారా?.. కొడాలి నానిని ఎందుకు అరెస్టు చేయలేదో.. డీజీపీ సమాధానం చెప్పాలన్నారు. డీజీపీ అనే పదాన్ని జగన్ పార్టీ నేతగా సవాంగ్ మార్చేశారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు.

# నెల్లూరు వైసిపి లో వార్

**ఆనం వర్సెస్ కోటంరెడ్డి**

**అక్రమ లే అవుట్స్ పై రగడ**

**సిఎం జగన్ నోటీసు లో అక్రమ లే అవుట్స్ దందా**

**అనధికారిక లేఔట్లు , ప్రభుత్వ భూముల ఆక్రమణల పై ఆనం విజయ కుమార్ రెడ్డి ధ్వజం**

నెల్లూరు జనవరి 24, (న్యూస్ పల్స్)క నెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడు గ్రామం 1వ వార్డు లో ప్రభుత్వ భూముల ఆక్రమణకుగురయ్యాయని డీ సీ సీ బీ మాజీ చైర్మన్ ఆనం విజయ కుమార్ రెడ్డి పోరు ప్రారంభించారు. కోడూరుపాడు పెన్నా ఏటి పొర్లు కట్ట భూమి కొందరు ఆక్రమించి లే అవుట్ లు వేస్తున్నారని సుమారు 30 ఎకరాలకు పైగా ఆక్రమించారని గ్రామస్థుల ఆరోపణ. కోడూరుపాడు లో ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 720 మంది, ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 2000 పట్టాలు ఇవ్వడం జరిగిందని అయన అన్నారు. దాదాపు 1000 కుటుంబాలకు పట్టాలు ఇచ్చారని 1000 పట్టాలు ఎవరి దగ్గర ఉన్నాయని అయన ప్రశ్నించారు. కోడూరుపాడు లో పెన్న ఏటికట్ట ప్రభుత్వ భూమి లో ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్ లు వేయడం సరికాదని అయన అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు ఏవైనా ఉంటె ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వ భూమిని వినియోగించుకోవచ్చని, దానికి మా సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు.ఈ విషయం పై కలెక్టర్, రెవెన్యూ అధికారుల తో చర్చించి న్యాయం కోసం పోరాడుతామని గ్రామస్థులు లకు హామీ ఇచ్చారు. దీనిపై వారిని ప్రశ్నించగా రూరల్ యం.యల్.ఏ కోటంరెడ్డి పేరు చెపుతున్నారని కానీ వారికి ఈ ఆక్రమణకి ఇందులో వారికి సంబంధం లేదని అకారణం గా వారి పేర్లు ఉపయోగిస్తున్నారని అంటున్నారు. కోడూరుపాడు సర్కారు పేపర్ మిల్లు లో వేస్తున్న రాధ కౌంటీ లేఔట్ లో దాదాపు 18 ఎకరాల పై చిలుకు ప్రభుత్వా భూమిని

ఆక్రమించినట్లు సుప్రీం కోర్టులో కేసు నడుస్తుంది. అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతొ అక్కడ ప్లాట్స్ కొన్నవారు నష్టపోతారు. దీనిపై అధికారులు మేల్కొని తగు చర్యలు తీసుకుంటే బావుంటుందని అన్నారు. అధికార పార్టీ పేరు చెప్పి మా పార్టీకి చెడ్డపేరు తీసుకురావదు. రైతులకు అన్యాయం జరిగితే సహించబోమని అన్నారు. ఇది ఇలానే కొనసాగితే చూస్తూ ఉండబోమని ఆనం హెచ్చరించారు..

# సమ్మెకు సై అంటున్న ఉద్యోగులు

విజయవాడ, జనవరి 24, (న్యూస్ పల్స్)ఉద్యోగులు సమ్మె వైపే మొగ్గు చూపింది పీఆర్సీ సాధన సమితి సిఎస్ కు నోటీసులు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం ఇచ్చారు. అటు ట్రెజరీ ఉద్యోగులు సహకరించకపోయినా?కొత్త జీతాలే చెల్లించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఇక ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకుప్రతి జిల్లాకు జేఏసీ తరపున ఓ రాష్ట్రస్థాయి నేతను పంపాలని నిర్ణయించారు. వీళ్లు జిల్లాల్లో జరిగిన ఉద్యమంపై ప్రతి రోజు నివేదిక ఇస్తారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ లను కూడా కలుపుకొని ఉద్యమం ఉధృతం చేయాలని నిర్ణయించారు. అలాగే విమర్శలను తిప్పికొట్టేందుకు..8 మందితో ఓ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు.అయితే మధ్యాహ్నం 12 గంటలకు చర్చలకు రావాలంటూ స్టీరింగ్ కమిటీని ఆహ్వానించిన జీఏడీ కార్యదర్శి శశిభూషన్. మెజార్టీ సభ్యులు?చర్చల ప్రతిపాదనను వ్యతిరేకించారు..అటు ఉద్యమానికి మరింత మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది పీఆర్సీ సాధన సమితి.మరోవైపు, సమ్మెలోకి ఆర్టీసీతోపాటు.. హెల్త్ డిపార్ట్మెంట్ను తీసుకురావాలని యోచిస్తున్నారు. ఇక 11వ పీఆర్సీ ప్రకారం పే రోల్ రెడీ చేసేది లేదని ట్రెజరీ ఉద్యోగులు తేల్చి చెప్పారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా జీతాలు చెల్లించేందుకు సిద్ధమవుతోంది ప్రభుత్వం. సిఎఫ్ఎంఎస్ పోర్టల్లో ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. బయోమెట్రిక్ మాడ్యూల్స్ తొలగించి.. అధికారుల సాయంతో కొత్త జీతాలు వేసేందుకు రెడీ అవుతోంది. సిఎఫ్ఎంఎస్ సీఈవోకు అవసరమైన టెక్నికల్ సపోర్ట్ ఇవ్వాలని సూచించింది ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ . ప్రభుత్వం జనవరి 17న జిఓ ఎంఎస్ నెం. 1 ద్వారా నోటిఫై చేసిన 2022 నాటి ప్రభుత్వ ఉద్యోగుల సవరించిన వేతన స్కేళ్లపై రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉద్యోగుల పీఆర్సీ జీవోలు సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టనుంది. సర్వీస్ బెనిఫిట్స్ తగ్గించడంపై కోర్టులో పిటిషన్ వేశారు ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ అధ్యక్షుడు కేవీ కృష్ణయ్య. విభజన చట్టం ప్రకారం ఎలాంటి బెనిఫిట్స్ తగ్గకూడదని పిటిషన్ లో పేర్కొన్నారు. సెక్షన్ 78(1) కి విరుద్ధంగా ఉన్న జీవో 1 ని రద్దు చేసేలా అదేశాలివ్వాలని కోరారు పిటిషనర్. ప్రతివాదులుగా ఏపీ ప్రభుత్వం, ఫైనాన్స్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీలు, కేంద్ర ప్రభుత్వం, పే రివిజన్ కమిషన్ ను చేర్చారు.అంతేకాకుండా, సవరించిన పే స్కేలు జూలై 1, 2018 నుండి అమల్లోకి వచ్చేలా నిర్ణయించారని పేర్కొన్నారు. అదే నోటిఫికేషన్లో అసంబద్ధమైన నిబంధనను అందించారని, దానికి విరుద్ధంగా చేసిన వేతన స్థిరీకరణలను తిరిగి పొందుతామని పిటిషనర్ కోరారు. ఇది పరిపాలనా, ఉ పాధి, కార్మిక చట్టాల స్థిర సూత్రాలకు విరుద్ధంగా ఉందన్నారు. పీఆర్సీ సిఫార్సులు,సెక్రటరీల కమిటీ ఫలితాలు విశ్లేషించలేదని, వాటిని కనీసం ఉ ద్యోగులకు వెల్లడించలేదని కృష్ణయ్య పేర్కొన్నారు.

# చర్చలతో ముందుకు వెళ్లండి

రాజమండ్రి, జనవరి 24, (న్యూస్ పల్స్)ప్రభుత్వం పై మరో సారి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తీవ్ర విమర్శలతో పాటు కొని సూచనలు కూడా చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ ఉద్యోగుల తాజా పరిస్థితి తాను ఇప్పటి వరకూ ఎప్పుడు ఎక్కడ చూడలేదని అంటున్నారు. ఉద్యోగస్తులకు కొత్త పి.ఆర్.సి అమలు చేయటం వల్ల 10,247 కోట్ల రూపాయల అదనపు భారం పడుతోందని ప్రభుత్వం అంటుంది. ఉద్యోగస్తులు అసలు మాకు జీతాలు పెంచొద్దు? మాకు పెంచిన కొత్త జీతాలు వద్దు పాత జీతాలే చాలు అంటున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు సమ్మెకు దిగుతున్నారు. అసలు ఇలాంటి పరిస్థితి తానెప్పుడూ చూడలేదన్నారు ఉండవల్లి.ఎక్కడైనా ఎప్పుడైనా ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ జీతాలు పెంచాలంటూ సమ్మెలు చేయటం చూశాను.. అంతేకానీ మాకు పెంచిన జీతాలు వద్దు.. పాత జీతాలే ముద్దు అంటూ సమ్మె నోటీసు ఇవ్వడం బహుశా ఇదే ప్రథమం అనుకుంటానని అన్నారు ఉండవల్లి.ఒకపక్క కరోనా బీభత్సం సృష్టిస్తోంది..మరొక పక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఇవన్ని ప్రభుత్వ ఉద్యోగులు దృష్టిలో పెట్టుకుని సమ్మెను ఆపవలసిందిగా ప్రార్థిస్తున్నానని చెప్పారు. జగన్ ప్రభుత్వము, ఉద్యోగ సంఘాలు.. పట్టింపులకు పోకుండా, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం సాధించవల్సిందిగా ఉండవల్లి అరుణ కుమార్ కోరుతున్నారు.

# ఎర్రచందనం దొంగల అరెస్ట్

**సూత్రధారుల కోసం కూపీ లాగుతున్న పోలీసులు**

నెల్లూరు,జనవరి24: రాపూరు అటవీప్రాంతంలో భారీగా ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకున్న పోలీసులు అసలు ముఠాను పట్టుకునే పనిలో పడ్డారు. రాపూరు ఫారెస్టులో భారీగా తమిళనాడు కూలీలు ఉన్నారనే పక్కా సమాచారంతో పోలీసులు రైడ్ చేశారు. 55 మంది కూలీలను అదుపులోకి తీసుకున్నారు. వారిచ్చిన సమాచారంతో రవాణాకు సిద్ధంగా ఉన్నభారీగా ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను చూసి వాహనాలను ఆపకుండా.రాపూరు అటవీ ప్రాంతంలో తమిళనాడు, పాండిచ్చేరికి చెందిన 55 మంది కూలీలతో స్మగ్లర్లు ఎర్రచందనం దుంగల్ని నరికిస్తున్నారు. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు అటవీ ప్రాంతానికి బయల్దేరారు. పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో ఎర్రచందనం స్మగ్లర్లు అడవిలో నుంచి పారిపోయే ప్రయత్నం చేశారు.పక్కా సమాచారంతో రైడ్ చేసిన పోలీసులు.. మొత్తం 55 మంది ఎర్రచందనం నరికే కూలీలు, ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన దాము, పాండిచ్చేరికి చెందిన పళని, వేలూరుకు చెందిన సుబ్రమణ్యంలు పైలెట్లుగా వ్యవహరిస్తూ, 55 మంది తమిళనాడు కూలీలను తీసుకువచ్చి రాపూరు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు నరికినట్లు పోలీసులు చెప్పారు.

# 700 కోట్లు లాభాలు దాటేసిన స్టీల్ ప్లాంట్...

విశాఖపట్టణం, జనవరి 24, (న్యూస్ పల్స్)విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పోరుపై తీవ్రం కానుంది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ఒక్క రోజు కూడా విరామం ఇవ్వకుండా నిరసన దీక్ష చేసిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. దీంతో భవిష్యత్ కార్యచరణపై ఉక్కు పరిరక్షణ పోరాట సమితి దృష్టి పెట్టింది. కరోనా పరిస్థితుల్లో కూడా స్టీల్ ప్లాంట్కు రూ.700 కోట్ల లాభాలు వచ్చాయని తెలిపారు. 150 మంది స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కరోనాతో మృతి చెందారన్నారు. వచ్చే నెల 12 తో నిరసన దీక్షలకు ఏడాది పూర్తవుతుందన్నారు. 365 జెండాలను పట్టుకుని నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్టు ఆయన వెల్లడించారు. వచ్చే నెల 13న ఉద్యమం ఏడాది పూర్తయిన సందర్భంగా బీజేపీ కార్యాలయ ముట్టడి, ఫిబ్రవరి 23న విశాఖ నగర బంద్తో పాటు రాష్ట్రబంద్కు పిలుపునిస్తామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 7 వరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు.స్టీల్ ప్లాంట్ వెనుక 16,500 కుటుంబాల త్యాగం ఉందని ఉక్కు పరిరక్షణ పోరాట సమితి మరో చైర్మన్ రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టిన పెట్టుబడి తప్ప బీజేపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇంత ఉద్యమం జరుగుతుంటే ఐతే స్టీల్ ప్లాంట్ అమ్మేస్తాం..లేదా తీసేస్తాం అంటున్నారు.ప్రపంచ వ్యాప్తంగా స్టీల్ ప్లాంట్ పోరాట స్ఫూర్తి తెలియాలని ఉధృతంగా ఉద్యమిస్తామన్నారు. కరోనా సమయంలో లిక్విడ్ ఆక్సిజన్ అందించాం. దీపం పేరు పెట్టి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయాలి అనుకున్నారో ఆ పథకంతోనే బీజేపీ ఆరిపోవడం ఖాయమని మంత్రి రాజశేఖర్ అన్నారు.స్టీల్ ప్లాంట్ను ఎట్టి పరిస్థితుల్లో రక్షించుకుని తీరుతామని వైసీఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మస్తానప్ప స్పష్టం చేశారు. కేవలం 5వేల కోట్లు పెట్టుబడి పెడితే 3 లక్షల కోట్లుకు కార్మికులు తీసుకుని వెళ్లారు. పెట్టుబడి దారుల పక్షణా బీజేపీ నిలిచినందుకు ఫిబ్రవరి 23, 24 దేశ వ్యాప్త సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ ఉద్యమంతో ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి తీరుతామన్నారు.

# ఏపీలో వీకెండ్..లాక్

విజయవాడ జనవరి 24, (న్యూస్ పల్స్)కరోనా మహమ్మారి రోజురోజుకు విజృంభిస్తోంది. మొన్నటి వరకు తగ్గుముఖం పట్టిన కరోనా రక్కసి ఇప్పుడు మరోసారి రెక్కలు చాస్తోంది. కరోనా వైరస్ కొత్త కొత్తగా రూపాంతరాలు చెంది ప్రజలపై విరుచుకుపడుతోంది. ఫస్ట్ వేవ్ తరువాత డెల్టా వేరియంట్ తో కరోనా ప్రజలను సెకండ్ వేవ్ రూపంలో భయభ్రాంతులకు గురిచేసింది. అంతేకాకుండా డెల్టా వేరియంట్ ఫస్ట్ వేవ్ కంటే 3 రెట్లు వేగంగా వ్యాప్తి చెంది ప్రపంచ దేశాలను సైతం తాన్ ముందు మోకరిల్లేలా చేసింది. అయితే ఇటీవల సౌతాఫ్రికాలో కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వెలుగులోకి వచ్చిన తరువాత తగ్గుముఖం పట్టిన కరోనా కేసులు మరోసారి పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఒమిక్రాన్ వేరియంట్ దాని ప్రభావాన్ని చూపుతుండడంతో అధికంగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఒమిక్రాన్ వేరియంట్ భారత్ లోకి కూడా ప్రవేశించి పలు రాష్ట్రాల్లో సైతం ఒమిక్రాన్ కేసులు నమోదవుతున్నాయి.ఒమిక్రాన్ ప్రభావంతో ఏపీలో కూడా భారీగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. ప్రతి రోజు 10వేలకు పైగా కొత్త కరోనా కేసులు నమోదవుతుండడం ఆందోళన కలిగించే విషయం. మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో భారీగా కరోనా కేసులు పెరుగుతుండడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నైట్ కర్ఫ్యూ, వీకెండ్ లాక్ డౌన్ లు విధించడంతో కరోనా కేసులు తగ్గడం మొదలుపెట్టాయి. అయితే ఇప్పటికే ఏపీలో నైట్ కర్ఫ్యూ అమలులో ఉంది. అయినప్పటికీ కరోనా కేసులు అధికంగా నమోదవుతుండడంతో.. ఇక వీకెండ్ లాక్ డౌన్ విధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో విద్యాసంస్థలకు కూడా సెలవులు ప్రకటించలేదు. కరోనా కేసులు తగ్గకపోతే ఏపీలో వీకెండ్ లాక్ డౌన్ అనివార్యమే..!

# వీసీ పై అనుచిత వ్యాఖ్యలు

**-ఏయూ పరిరక్షణ వేదిక**

విశాఖపట్నం జనవరి 24, (న్యూస్ పల్స్) ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జాన్ వెస్లీ సంఘ విద్రోహ శక్తిగా తయా రయ్యాడనీ ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిరక్షణ వేదిక తెలిపింది. ఇటీవల అతనిని యూనివర్సిటీలోని తన గది నుండి ఖాళీ చేయించడాన్ని తామంతా స్వాగతిస్తున్నామని యూనివర్సిటీ పరిరక్షణ వేదిక సభ్యులు తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్లాటినం జూబ్లీ హాల్లో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ప్రొఫెసర్ శారొన్ రాజు, హిందీ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ ప్రొఫెసర్ సత్య నారాయణ మాట్లాడారు. యూనివర్సి టీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రసాద్ రెడ్డి పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.మరోసారి ఉప కులపతి పై ఇటువంటి వ్యాఖ్యలు చేసిన చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పై అక్కసుతో అరాచకాలకు పాల్పడ్డారం టూ అని జాన్ వెస్లీ ప్రయత్నిస్తున్నా రని, పోలీసులు ఇప్పటికే నిఘా పెట్టా రని తెలియజేశారు.తాను ఒక దళితు డినీ అని చెప్పుకుంటున్న జాన్ వెస్లీ అసలు ఎస్సీ నే కాదనీ...బిసి అని కోర్టు తీర్పు ఇచ్చిందనీ గుర్తు చేశారు. 1995 లో జాన్ వెస్లీ కేవలం ఫీల్డ్ ఆఫీసర్ గా జాయిన్ అయ్యి, ప్రొఫసర్ గా రిటైర్ అయ్యారనీ, ఆయన పని చేసిన కాలంలో అనేక అకృత్యాలకు పాల్పడ్డారనీ తెలిపారు. ఇందులో భాగంగా ఒక సారి డిస్మిస్ కాబడి మళ్ళీ అందరి కాళ్ళు పట్టుకుని తిరిగి ఉద్యోగంలో చేరారనీ అన్నారు.

# ఈపీడీసీఎల్ ముట్టడి

విశాఖపట్నం జెనవరి 24, (న్యూస్ పల్స్) ఎంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యుత్ ఛార్జీలపై జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ లో విద్యుత్ చార్జీలు పెంచవద్దని ఆ పార్టీలు నిరసన వ్యక్తం చేసాయి. ఇందులో భాగంగా గురుద్వార్ వద్ద ఈపీడీసీఎల్ ప్రధాన కార్యాలయాన్ని వామపక్ష నేతలు ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యుత్ డిస్కంలు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కరోణ కాలంలో పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో మళ్లీ విద్యుత్ చార్జీలు పెంచాలని జరుపుతున్న ప్రజాభిప్రాయ సేకరణ ను నిలిపి వేయాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ, సిపిఐ నగర కార్యదర్శి పైడ్రాజు, సిపిఎం నాయకులు జోగినాయుడు, సిపిఎం కార్పొరేటర్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 7 రద్దు చేయాలి

### జీవో కాపీలు దగ్ధం-: సి ఐ టి యు



నంద్యాల జనవరి 24, ( విభారె) :-మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంట్రాక్టువర్కర్స్ యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఆర్ టీ నెంబర్ . 7 ను రద్దు చేయాలనీ, పట్టణంలోని శ్రీనిధి సెంటర్ దగ్గర జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం సిఐటియు అధ్యక్షులు లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, భాస్కరాచారి లు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం గతం లొ ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ సమాన పనికి -సమాన వేతనం అమలు చేయాలనీ, పర్మినెంట్ చేయాలనీ, మునిసిపల్ కార్మికులు కు జీవో ఆర్ టి నెంబర్ ,1615 అమలు చేయాలనీ అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం కు మునిసిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని, గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా మునిసిపల్ కార్మికులకు లక్ష రూపాయలు వేతనం ఇచ్చిన తక్కువే, కాంట్రాక్టు ఢఅవుట్ షోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తా అన్న ముఖ్య మంత్రి గారు మాట తప్పారు,మడమ తిప్పారు ఇప్పటికైనా ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, కరిముల్లా మరి కొంతమంది నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధిహామీ పనులు కల్పించి,వలసలను అరికట్టాలి

తుగ్గలి:జనవరి 24, ( విభారె) మండల వ్యాప్తంగా ప్రజలు వలసలకు వెళ్లకుండా ఉపాధి పనులను కల్పించి వలసలను అరికట్టాలని నాయకులు శ్రీరాములు,ఈశ్వరప్ప,రంగరాజు లు ఏపీఓ రామకృష్ణ కు వినతి అందజేశారు.గ్రామంలో ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలకు వర్షాలు రాక, రబీ పంటలకు తుఫాన్ కారణంగా వేసిన పంటలు నాశనం అయ్యాయి.ఈ కారణంగా గ్రామంలో వ్యవసాయ పనులు లేక కుటుంబ పోషణకు గ్రామంలోని చాలా మందిపేదలు సన్న,చిన్న కారు రైతులు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు.పేదలను ఆదుకుని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఉపాధిహామీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని,అలాంటి ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పుడు పనులు కల్పించటం లేదని,సాఫ్ట్ వేర్ మార్పు పేరుతో కేంద్రం చేతిలోకి పథకం వెళ్ళిందంటూ కుంటిసాకులు చెబుతున్నారని వారు తెలియజేశారు. ఉపాధిహామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు.

## నలంద స్కూల్ పై ఏందుకంత మమకారం అధికారులకు యస్ యప్ ఐ



నంద్యాల జనవరి 24, ( విభారె) :- నంద్యాల పట్టణంలో సోమవారం నాడు ఓ ప్రకటనలో యస్ యప్ ఐ నాయకులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు పాటించని నలంద విద్యాసంస్థల యాజమాన్యం వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నలంద జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు , యాజమాన్యం వారికి వెంటనే షోకాజ్ నోటీసులు అందించాలని ఆర్ఐఓ శంకర్ నాయక్ గారికి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్ వినతి పత్రం సమర్పించారు. స్థానిక నంద్యాల పట్టణంలో ఉన్న నలంద విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులకు నలంద మీద ఏంతుకంత ప్రేమో అర్థం కావడం లేదని అన్నారు. . నలంద విద్యా సంస్థలకు పోలీస్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, మున్సిపల్ శానిటరీ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ లేకున్నా, అదేవిధంగా హాస్టల్ నిర్వహించడానికి కూడా అనుమతి లేకున్నా విద్యార్థుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ నాణ్యతలేని భోజనాన్ని అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు , పరిమితికి మించి హాస్టల్లో విద్యార్థులను ఉంచుతున్నారని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఇంటర్మీడియట్ నిబంధనల ప్రకారం రెండెకరాల ఆటస్థలం,వాహన సౌకర్యం, పార్కింగ్ స్థలం, బాల ,బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్ల సౌకర్యం,ల్యాబ్ గ్రంథాలయం, సైన్స్ విభాగానికి 2000 చదరపు అడుగులు, ఆర్ట్స్ విభాగానికి 1200 చదరపు అడుగులు స్థలం ఉండాలి. భౌతిక శాస్త్రం 4 టేబుల్స్ 20 చొప్పున ఉండాలి రసాయనశాస్త్ర ల్యాబ్కి 4 టేబుల్స్ ఉండాలి ప్రతి ప్రయోగశాలకు రెండు అలమరాలు ఉండాలని . అయితే వీటికి విరుద్ధంగా నలంద కళాశాల నడుస్తుందని అని వెంటనే ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు కళాశాలల పై చర్యలు తీసుకోని. యాజమాన్యం వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని , కళాశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు . లేకపోతే ఆందోళనలకు సిద్ధమవుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించి

## గ్రామీణ వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి

### సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక. సంఘం. డిమాండ్




నంద్యాల జనవరి 24, ( విభారె) నంద్యాల పట్టణంలో సోమవారం నాడు నంద్యాల డివిజన్ ప్రాంతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించి 200పని దినాలను కల్పించి 600 రూపాయలు వ్యవసాయ కార్మికులకు ఇవ్వాలని. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. పట్టణ కార్యదర్శి. కే. ప్రసాద్. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఏ. సుబ్బరాయుడు. ఏ ఐ టి యు సి. పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గోస్పాడు మండల కార్యదర్శి హరిబాబు. ఏ ఐ టి యు సి గోస్పాడు మండల కార్యదర్శి. సుబ్బయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిరుపేద గ్రామీణ కార్మికులకు దినసరి కూలీలుగా ఏర్పాటుచేసి అమలు చేసే విధంగా పార్లమెంటులో మరియు దేశవ్యాప్తంగా ఉద్యమాల ద్వారా అమలు చేసిన ఘనత సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘమునకు దక్కుతుందన్నారు. కేంద్రంలో. రాష్ట్రంలో. బీజేపీ. వైయస్సార్ సిపి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక కరోనా మహమ్మారి పేరుతో కూలీలకు పనులు ఇవ్వకపోవడంతో గ్రామీణ కార్మికులకు అటు పనులు దొరకక ఇటు గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం కాకపోవడంతో పేదరికంతో ఇబ్బందులు ఎదుర్కోవడం విచారకరమని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం లో కులాల వారీగా కూలీలను ఇచ్చే జీ.వో లను తీసుకొచ్చి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వీటన్నిటికీ వ్యతిరేకంగా నిరుపేదలకు భూములు కావాలని ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరుతూ అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు సన్నాహాల్లో భాగంగా డోన్ పట్టణంలో 31-1- 2022 సోమవారం ఉదయం 10 గంటలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పతకము- వలసలు- ప్రభుత్వ సంక్షేమ పథకాలు- కర్తవ్యం పై జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కావున నంద్యాల డివిజన్ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలు గ్రామీణ ఉపాధిహామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రాతన గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీదేవి



తుగ్గలి:జనవరి 24, ( విభారె) తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదని ఫిర్యాదు అందడంతో ఎమ్మెల్యే సోమవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదేవిధంగా వసతి గృహంలో గల సౌకర్యాలను పరిశీలించి,విద్యార్థులతో మాట్లాడారు.వంటశాలలో వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న పప్పును చూసి ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.నీళ్లచారులాగా ఉండటం ఏంటని వంట మాస్టర్ ను ప్రశ్నించారు.హాస్టల్ వార్డెన్ సెలవులో ఉన్నాడని తెలవడంతో,మరొకసారి తనిఖీకి వస్తానని పరిస్థితి ఇలాగే ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు.విద్యార్థుల వసతి గృహాల్లో ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు.అనంతరం రాతన గ్రామంలో జగనన్న కాలనీలో చేపడుతున్న ఇళ్ళ నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాతన మోహన్ రెడ్డి,ఉమా మహేశ్వర రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీ రంగడు,పత్తికొండ కో ఆప్షన్ మెంబర్ కారుమంచి నజీర్, సర్పంచ్ రాచప్ప, ఎర్రిస్వామి,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు,తుగ్గలి షామీర్ భాష,తుగ్గలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కే.ఈ శ్యాంబాబు కొరకు ప్రత్యేక పూజలు

తుగ్గలి:జనవరి 24, ( విభారె): కరోనా వైరస్ బారి నుండి పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కేఈ శ్యాంబాబు త్వరగా కోలుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున తుగ్గలి మండల తెలుగు యువత మండల అధ్యక్షులు గిరిగెట్ల సత్యప్రకాష్ మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామం నందు కొలువుదీరిన బసవేశ్వర స్వామి కు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి,కే.ఈ శ్యాంబాబు ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.అనంతరం తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్య ప్రకాష్ మాట్లాడుతూ కరోనా వైరస్ నుంచి ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకుని,ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టి టిడిపి నాయకులను కార్యకర్తలను మరియు యువకులను ఉత్తేజపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో టిడిపి యువ నాయకులు మదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాస్ తో 'రాజా డీలక్స్'.. డైరెక్టర్ మారుతి ఏమన్నారంటే..?




ప్రస్తుతం వరుస పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్న యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ మరో ప్రాజెక్ట్ కు సైన్ చేయబోతున్నారనే ఓ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతితో ఓ సినిమా చేయడానికి రెడీగా ఉన్నారని.. ఖీఖీఖీ ప్రొడ్యూసర్ డీవీవీ దానయ్య మరియు 'ఆచార్య' నిర్మాత నిరంజన్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారనేది ఈ వార్త సారాంశం.ఇది హారర్ కామెడీ జానర్ లో ఉంటుందని.. 'రాజా డీలక్స్' అనే క్యాచీ టైటిల్ పరిశీలనలో ఉందని ఊహాగానాలు వచ్చాయి. పాన్ ఇండియా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ప్రభాస్.. మధ్యలో కాస్త గ్యాప్ చూసుకుని మారుతి మూవీని కంప్లీట్ చేస్తారని సోషల్ మీడియాలో రూమర్స్ చక్కర్లు కొట్టాయి.ప్రభాస్ - మారుతి వంటి అరుదైన కాంబినేషన్ పేరు వినగానే సినీ అభిమానులు ఒక్కసారిగా సర్ప్రైజ్ అయ్యారు. ఇప్పటి వరకు ఏ పెద్ద హీరోని హ్యాండిల్ చేయని మారుతీతో ప్రభాస్ ఎలా సినిమా చేయడానికి ఒప్పుకున్నారని డార్లింగ్ ఫ్యాన్స్ ఆశ్చర్యపోయారు. ఇందులో నిజమెంతని ఆరాలు తీయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ తో 'రాజా డీలక్స్' సినిమా వార్తలపై మారుతి ట్విట్టర్ వేదికగా స్పందించారు."నా ఫ్యూచర్ ప్రాజెక్టు - టైటిల్స్ - జానర్లు - మ్యూజిక్ డైరెక్టర్స్ మరియు సిబ్బంది.. మొదలైన వాటి గురించి చాలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కానీ కాలమే అన్నీ వెల్లడిస్తుంది. మీ మద్దతు మరియు ప్రోత్సాహానికి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. జాగ్రత్తగా ఉండండి.. మాస్క్ ధరించి సురక్షితంగా ఉండండి" అని మారుతి ట్వీట్ లో పేర్కొన్నారు.అయితే మారుతి ట్వీట్ ప్రభాస్ తో సినిమాపై క్లారిటీ ఇవ్వకపోగా.. డార్లింగ్ ఫ్యాన్స్ ని మరింత కన్ఫ్యూజన్ లోకి నెట్టేసింది. ఎందుకంటే ట్వీట్ లో ఎక్కడా ప్రభాస్ తో సినిమా చేయడం లేదని చెప్పలేదు.. అలాగని ప్రాజెక్ట్ ఉంటుందని కూడా కన్ఫర్మ్ చేయలేదు. మరి మారుతి డిప్లొమాటిక్ ట్వీట్ వ్యూహాత్మక మౌనమని అనుకోవాలేమో అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

## సినిమాల తరువాత నేను ఎక్కువగా ఇష్టపడేది వాటినే!



నాగచైతన్య చూడటానికి చాలా సాఫ్ట్ గా కనిపిస్తుంటాడుగానీ బైక్ లను .. కార్లను ఆయన చాలా ఫాస్టుగా డ్రైవ్ చేస్తుంటాడు. అయితే సినిమాల్లోకి వచ్చిన తరువాత రేసర్ గా ఆయన తన వేగాన్ని తగ్గించాడుగానీ వాటిపై ఆ ఇష్టం మాత్రం అంతే ఉంది. కొత్తగా మార్కెట్లోకి వచ్చిన ఖరీదైన బైక్ లను .. కార్లను ఆయన ఒక చూపు చూస్తుంటాడు. వాటిపై ఆయనకి మంచి అవగాహన ఉండటం వలన ఆయా మోడల్ కార్లను లాంచ్ చేసే వేడుకల్లో ఆయన కనిపిస్తూ ఉంటాడు. ఇక సినిమాల్లోను బైక్ లకు .. కార్లకు సంబంధించిన సన్నివేశాల్లో పాల్గొనడం తనకి మరింత ఇష్టంగా ఉంటుందని చైతూ చెప్పాడు.గతంలో ఆయన ఒక ఖరీదైన కారును కొనుగోలు చేసి మళ్లీ దానిని తన టేస్టుకు తగినట్టుగా రీ మోడల్ చేయించినట్టుగా వార్తలు వచ్చాయి. తాజా ఇంటర్వ్యూలో అందుకు సంబంధించిన ప్రశ్న ఎదురుకాగా చైతూ ఇలా స్పందించాడు. "ఒకసారి నా బర్త్ డేకి నాన్న ఒక కారును గిఫ్ట్ గా ఇచ్చారు. ఆ కారును నాకు నచ్చినట్టుగా మార్చుకున్నాను. జపాన్ నుంచి కొన్ని పార్ట్స్ తెప్పించి నాకు కావలసినట్టుగా చేయించుకున్నాను. కార్లు .. బైకులు .. ఆ ప్రపంచమంటే నాకు ఇష్టం. సినిమాల తరువాత నేను ఎక్కువగా ఇష్టపడేది వాటినే. నాకు ఏ మాత్రం తీరిక దొరికినా కొత్తగా మార్కెట్లోకి వచ్చిన బైకులను .. కార్లను గురించి స్టడీ చేస్తుంటాను" అని చెప్పుకొచ్చాడు.ఇక నాగార్జున మాట్లాడుతూ .. "మొదటి నుంచి కూడా నాకు బైక్స్ ఇష్టం. అందుకు ముందు సైకిల్ పై కూడా తిరిగాను. కాలేజ్ కి వెళ్లివచ్చింది సైకిల్ పైనే. ఇప్పుడంటే అందరూ సైకిళ్లు మానేశారు గానీ అప్పట్లో అంతా సైకిళ్లు ఉపయోగించేవారు" అని అన్నారు. ఇక ఇద్దరి కాంబినేషన్లో సంక్రాంతికి వచ్చిన 'బంగార్రాజు' రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. ప్రస్తుతం నాగ్ సినిమా 'ది ఘోస్ట్' సెట్స్ పై ఉంటే చైతూ 'థ్యాంక్యూ' సెట్స్ పై ఉంది. ఈ ఏడాదిలోనే ఈ సినిమాలు కూడా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

## ఆ అమ్మాయి కళ్లలో కళ్లు పెట్టి చూస్తే ఉప్పెనే



ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి.. ! టైటిల్ తోనే క్యూరియాసిటీ పెంచారు సుధీర్ బాబు - ఇంద్రగంటి బృందం. కృతి శెట్టి లాంటి అందమైన ప్రతిభావంతురాలైన నటిని ఎంపిక చేసుకోవడమే గాక.. ఈ సినిమాని రొమాంటిక్ ఎంటర్ టైనర్ గా రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో సుధీర్ బాబు- కృతి శెట్టి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. పి.జి.విందా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ చేస్తున్నారు. బెంచ్ మార్క్ స్టూడియోస్ బ్యానర్ పై మహేంద్రబాబు- కిరణ్ బళ్లపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.తాజాగా ఈ మూవీ టీజర్ విడుదలైంది. టీజర్ లో కళ్ల డాక్టర్ తో ప్రేమలో పడే సినిమా డైరెక్టర్ గా సుధీర్ బాబు నటన ఆకట్టుకుంది. ఇక ఐ డాక్టర్ పాత్రలో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి ఎంతో అందంగా ఒదిగిపోయి కనిపించింది. ఈ సినిమా ఆద్యంతం సుధీర్ బాబు - కృతి మధ్య అద్భుతమైన రొమాన్స్ నేపథ్యంలో తెరకెక్కిందని అర్థమవుతోంది. ఇంద్రగంటి ఈసారి తన స్క్రిప్ట్ లో స్క్రీన్ ప్లే పరమైన మ్యాజిక్ చేస్తున్నారా లేదా చూడాలి.తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన కొత్త స్టిల్ వైరల్ గా మారింది. కృతి కళ్లలో కళ్లు పెట్టి చూస్తున్న సుధీర్ బాబు ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. బీచ్ పరిసరాల్లో ప్రేమ జంట రొమాంటిక్ వ్యవహారం ఎంతో బావుంది అంటూ ఈ ఫోటోగ్రాఫ్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. ఉప్పెన తర్వాత వరుస సినిమాల్లో నటిస్తున్న కృతికి ఈ సినిమా కూడా కీలకం కాగా.. వీ లాంటి ఫ్లాప్ తర్వాత సుధీర్ బాబుకి మంచి హిట్టు పడాల్సిన అవసరం ఉంది. శ్రీదేవి సోడా సెంటర్ తో ఫర్వాలేదనిపించాడు కాబట్టి ఇప్పుడు మరో హిట్టుపైనా కన్నేశాడు.

## ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా స్మృతి మంధాన




భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధానకు సముచిత గౌరవం దక్కింది. 2021 ఏడాదికి గానూ ఆమె ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో పరిమిత ఓవర్ల సిరీస్‌లలో భాగంగా భారత్ కేవలం రెండే మ్యాచ్‌లలో గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ రెండు విజయాల్లోనూ ఓపెనర్ స్మృతి కీలక పాత్ర పోషించింది. రెండో వన్డేల్లో 80 పరుగులతో అజేయంగా నిలిచిన ఆమె... చివరి టీ20 మ్యాచ్‌లో 48 పరుగులు చేసింది. అదే విధంగా.... ఇంగ్లండ్‌తో టెస్టు మ్యాచ్‌లో 78 పరుగులు సాధించిన ఆమె... మ్యాచ్ డ్రా కావడంలో తన వంతు పాత్ర పోషించింది. అంతేగాక భారత్ గెలిచిన ఏకైక వన్డే సిరీస్‌లో 49 పరుగులతో రాణించింది. ఇక టీ20 సిరీస్‌లో భాగంగా 15 బంతుల్లో కీలకమైన 29 పరుగులతో పాటు అర్ధ సెంచరీ సాధించి సత్తా చాటింది. అంతేగాక ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భాగంగా రెండో వన్డేలో స్మృతి మంధాన 86 పరుగులు చేసింది. ఇక కంగారూలతో జరిగిన ఏకైక టెస్టులో సెంచరీ సాధించింది. ఇలా పలు మ్యాచ్‌లలో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న స్మృతిని ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక చేసింది. ఐసీసీ వుమెన్స్ టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2021 అవార్డును ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ టమీ బేమౌంట్ గెలుచుకున్న సంగతి తెలిసిందే.

### టీమిండియాకు భారీ షాకిచ్చిన ఐసీసీ

టీమిండియాకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో ఓటమి పాలైన భారత జట్టుకు.... వన్డే సిరీస్‌లో ఘోర పరాభవం ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్కంఠగా సాగిన మూడో వన్డేలో 4 పరుగుల తేడాతో ప్రొటీస్ విజయం సాధించడంతో వైట్‌వాష్ తప్పలేదు. ఇక ఈ ఓటమి భారంతో నిరాశలో ఉన్న టీమిండియాకు మరో షాక్ తగిలింది. స్లో ఓవర్ రేటు కారణంగా రాహుల్ సేనకు ఐసీసీ భారీ జరిమానా విధించింది. మ్యాచ్ ఫీజులో 40 శాతం కోత పెట్టింది. ఐసీసీ నియావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం... నిర్దేశిత సమయంలో వేయాల్సిన ఓవర్ల కంటే తక్కువ ఓవర్లు వేసిన కారణంగా ఈ మేరకు ఫైన్ విధించినట్లు పేర్కొంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190